పాసితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 99 : : హైదరాబాద్, మంగళవారం 18 - 4 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

వచ్చేవారం హైదరాబాదుకు శ్రీమతి ఇందిరా గాంధీ రాక

హైదరాబాదు, ఏప్రిల్ 17: కస్తూరిబాధర్మనిధి సేకరణార్థం శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాదుకు వచ్చేవారం రాగలదని తెలిసింది.

నిజామాబాద్ జిల్లా అనాముద్‌పూర్, మిర్జాపూర్ గ్రామాల్లోని కస్తూరిబా జాతీయ స్మారక కేంద్రాలను దర్శించుటకు ఆమె వచ్చే మాసం ఆచటికి వెళ్ళుతుంది. ఈ సందర్భమున ఆమె నిజామాబాద్ జిల్లా పరిషత్తు భవనమునకు శంకుస్థాపన చేయుటేగాక ఒక బహిరంగ సభలో కూడ ఉపన్యసిస్తుందని తెలియుచున్నది.

స్వతంత్రపార్టీ జనసంఘముతో పొత్తు

మద్రాసు, ఏప్రిల్ 17: స్వతంత్రపార్టీతోగాని లేక జనసంఘంతోగాని వచ్చే ఎన్నికల్లో తాము పొత్తులకేసే ప్రశ్నే లేదని నేడిచట భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ అన్నారు. ఇతర పార్టీల విషయంలో యేదో కొంతవరకు యెన్నికల సర్దుబాట్లు జరుగుతే జరుగవచ్చని, అదికూడ అంతఅవసరమైతే నేతన్న జరుగవని ఆయన చెప్పారు. భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసంఘం పార్టీ కార్యనిర్వాహక వర్గమును, సెక్రటేరియట్ సభ్యులను ఎన్నుకొనుటకు జూన్ 8, 1961న సమావేశమైనపుడు పార్టీఎన్నికల మానిఫెస్టో విషయమై తుది నిర్ణయం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

క్యూబాపై తిరుగుబాటుదార్ల దండయాత్ర ప్రారంభం

శాశ్వతంగా రాయలసీమ కరవు నివారణకు ప్రతిపాదనలు

చేయవలసిందిగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి: నంద్యాలలో వ్యవసాయ కళాశాలకై స్థానికుల అభ్యర్థన

హైదరాబాద్, ఏప్రిల్ 17

రాయలసీమ ప్రాంతానికి చెందిన పీనియర్ అసెంబ్లీ సభ్యులు, సాంఘిక సేవకులు సంయుక్తంగా సమావేశమై రాయలసీమ ఎదుర్కొంటున్న క్షామాన్ని శాశ్వతంగా నివారించడానికి ఆ ప్రదేశం అభివృద్ధి చేయడానికి అనువైన ప్రతిపాదనలు చేయవలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసోదరం సంజీవయ్య యీ నెల 11 న నంద్యాలలో మంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవంచేసిన సమయంలో మున్సిపల్ ఆఫీసు మైదానంలో జరిగిన బహిరంగసభలో అన్నారు. సభకు ప్రజాశాకల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి శ్రీ పి. రంగారెడ్డి పేరు పెట్టబడే రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నంద్యాలకు రెండుమైళ్ళ దూరంలో శ్రీ పి. పి. కాలవ్ వద్ద నిర్మించబడ్డ బాటర్ హెడ్ వర్క్సుకు ప్రారంభోత్సవాలు జరిపారు.

ముఖ్యమంత్రి, ప్రజాశాకల మంత్రి కర్నూలు నుంచి నంద్యాలకు వచ్చే సమయంలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ఎం. ఎల్. సి., పెండెకంటి వెంకట సుబ్బయ్య, ఎం. పి; శ్రీ ఎస్. కె. లింగం ఎం. ఎల్. ఏ., జిల్లా కలెక్టర్ శ్రీ జి. జాకాయణ రెడ్డి తదితరు అరిశాక్లు వెంటవున్నారు. పట్టణ మున్సిపల్ చైర్మన్ అతిథులకు ఇస్పెక్షన్ బంగళావద్ద ఘనముగా స్వాగతం యిచ్చారు. ముఖ్యమంత్రి, ప్రజాశాకల మంత్రి నీటి సరఫరా పథకానికి చెందిన హెడ్ వర్క్సును పరిశీలించే సమయంలో వారికి ఎక్స్‌క్యూటివ్ యింజనీరు చాని లోయోట్టు చేసిన విభాగాలను గురించి వానిద్వారా జరిగే పనినిగురించి వివరించారు.

బహిరంగ సభలో మున్సిపల్ చైర్మన్ అందచేసిన స్వాగత పత్రంలో నంద్యాలలో వ్యవసాయ కళాశాలను నెలకొల్పవలసిందని, అభ్యర్థిస్తూ దానికి తగిన అన్ని సౌకర్యాలు వున్నాయని, 40 యేండ్లవాడు నెలకొల్పబడ్డ వ్యవసాయ పరిశోధన కేంద్రం; పత్తి, వేరుసెనగ పంటలకు సంబంధించిన విషయాలపై పరిశోధన కృషి చేస్తున్నదని 10 మైళ్ల దూరంలో నున్న మహానందిలో పశు సంవర్ధక క్షేత్రాన్ని నెలకొల్పిందని కె. సి. కెనాల్‌కు చెందిన నీటి వనరులు అందుబాటులో వున్నాయన్నారు.

(చివర పేజి చూడుడు)

యు. ఎస్. కు నేపాల్ రాయబారి

ఖాట్మండ్, ఏప్రిల్ 17

నేపాల్ మాజీ ప్రధాని ఎం. పి. కొయిరాలా యునైటెడ్ స్టేట్సుకు నేపాల్ రాయబారిగా నియమింపబడినాడు.

కర్నూలుజిల్లాలో గ్రామాధికారులచేపని నిలిపివేత

హైదరాబాద్, ఏప్రిల్ 17

నేతనాల హెచ్చింపు మున్నగు తమకోర్కెల ప్రభుత్వం పూర్తిచేయలేదని ఆక్షేపణ సూచకంగా కర్నూలు తాలూకాకు చెందిన 140 గ్రామాధికారులు తమపనుల మానివేశారు.

ఈ గ్రామాధికారులపై రెవెన్యూ అధికారులు క్రమశిక్షణా చర్యను తీసుకుంటున్నారని తెలుస్తున్నది.

గుజరాత్‌కు ప్రత్యేక పి అండ్ టి మండలం

అహ్మదాబాదు, ఏప్రిల్ 17

అహ్మదాబాదులో పోస్టుమాస్టరు జనరల్ ఆఫీసును పెడుతూ గుజరాత్ రాష్ట్రానికి ప్రత్యేక పోస్టు మరియు టెలిగ్రాఫ్ మండలం త్వరలోనే ఏర్పరచబడుతుంది.

ఒరిస్సా ఎన్నికలకు ఆంధ్ర నుండి కాంగ్రెస్ కార్యకర్తలు

సరిహద్దు జిల్లాలలో ప్రచారానికి శ్రీ పి. వి. జి. రాజు నాయకత్వం

హైదరాబాదు, ఏప్రిల్ 17

ఒరిస్సాలో జరిగే మధ్యంతర ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉత్కళ కాంగ్రెసుకు సరిహద్దు జిల్లాలలో పూర్తి ప్రచారం చేసి పెడుతుంది.

ఈ ప్రచార ఉద్యమానికి రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నాయకత్వం వహిస్తారు.

సింహాచలంలో ఈ సందర్భంగా ఈనెల 19, 20 తేదీలలో జరిగే సంప్రదింపులలో పాల్గొనడానికి ఎ. పి. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ పెమరాజు వెంకటరావు వెళ్ళుతున్నారు. శ్రీ పి. వి. జి. రాజు ప్రస్తుతం అక్కడే ఉన్నారు.

శ్రీకాకుళం విశాఖ జిల్లాల కాంగ్రెసు కమిటీల అధ్యక్ష కార్యదర్శులు ఆ తేదీలందు సింహాచలానికి రావలసినదిగా కోరబడినారు. ఒరిస్సాలో ఎన్నికల ప్రచారానికి వందమంది కాంగ్రెసు కార్యకర్తలు కనీస పక్షంలో ఆంధ్రనుండి సంపబడగలరు. శ్రీ పి. వి. జి. రాజు ఏప్రిల్ 29 నుండి మే 6 వరకు ఒరిస్సాసరిహద్దుజిల్లాలలో పర్యటిస్తారు.

దిగుమతి వాణిజ్య కంట్రోలు సంస్థ

అర్ధ సంవత్సరం కార్యకలాపాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

1961 మార్చి 31 వ తేదీతో అంతమైన అర్ధ సంవత్సరంలో, దిగుమతి వాణిజ్య కంట్రోలు సంస్థకు దిగుమతి లైసెన్సుల నిమిత్తం 1,89,509 దరఖాస్తులు అందాయి. దరఖాస్తులకు సంబంధించిన వ్యవహారాలను వీలైనంతవరకు అవి అందిన వెంటనే పరిష్కారం చేయడం జరుగుతోంది. లైసెన్సింగు కాలపరిమితి అంతంలో పెండింగులో ఉన్న దరఖాస్తుల సంఖ్య 1.161 మాత్రమే. అంటే వీటి సంఖ్య మొత్తం దరఖాస్తులలో 0 6 శాతం.

దిగుమతి లైసెన్సులకు సంబంధించిన దరఖాస్తుల సంగతి చూడడమే కాకుండా, వ్యాపారస్తులు, వాణిజ్య మండలులు, వాణిజ్య సంస్థలు విధానం గురించి, నియమ నిబంధనలకు అన్నాళ్ళకు సంబంధించి వ్రాసే ఆ సంఖ్యాకమైన ఉత్తరాలకు కూడా యీ సంస్థ జవాబులూ వ్రాస్తూ వచ్చింది. మార్చి 31 తో అంతమైన అర్ధ సంవత్సరంలో ఇలా వ్రాసిన ఉత్తరాల సంఖ్య 7 లక్షలకు పైబడింది.

వ్యాపారంలో దురాచారాలను నిగ్రహించడానికి బహు జాగ్రత్త తీసుకోడం జరిగింది. దిగుమతి ఎగుమతి వాణిజ్య కంట్రోలు నిబంధనలను ఉల్లంఘించినందుకు యీ కాలంలో 42 కంపెనీలను శిక్షార్హుల జాబితాలో చేర్చారు.

1959 అక్టోబరు- 1960 మార్చిలో ప్రవేశపెట్టిన పునరావృత్తపు లైసెన్సింగు పథకాన్ని కొనసాగించారు ఈ పద్ధతి క్రింద దరఖాస్తులు అందజేసిన 72 గంటలలోగా లైసెన్సులు సంపాదించడానికి వీలు అవుతుంది. ఈ పథకం అనేక మంది కోటాదారులకు ఎంతో ఉపయోగ పడింది.

బట్టల మిల్లులకు శక్తి

మిల్లులు నడిచేందుకూ, హెచ్చవుతోన్న బట్టల మిల్లుల అవసరాలకు సరిపడేందుకూ విశ్వసనీయమైన శక్తి మూలము.

జ్యోతి వారు మిల్లులలోని ప్రతియొక్క మిషను ప్రత్యేక అవసరాలకు సరిపోయే బట్లు టెక్స్‌టైల్ మోటర్లను నిర్మిస్తున్నారు.

జ్యోతి టెక్స్‌టైల్ మోటర్ల ప్రత్యేకతలు: • మిషన్‌యొక్క పనికి సరిపోయే టార్క్-స్పీడ్ ప్రత్యేకతలు • గట్టి, సుదృఢమైన నిర్మాణం • సంపూర్తిగా కప్పివేయు ఫ్రేము • డైనామిక్ బాలెన్సు • లీయరింగులు కొరకు ప్రత్యేక పైన "ఆయిల్-స్విచ్" ఏర్పాటు

Quality is our Creed

జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్

బరోడా.3

డిస్ట్రిబ్యూటర్స్: ఇండియన్ కమర్షియల్ కంపెనీ, ప్రయివేట్ లిమిటెడ్ 141, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

జ్యోతి

నాల్గు ప్రదేశాల్లో తిరుగుబాటు దార్లు దిగినటుల వెల్లడి

యు. ఎస్. ప్రభుత్వం తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నదని క్యూబా ప్రధాని ఆరోపణ

న్యూయార్క్, ఏప్రిల్ 17

క్యూబా దక్షిణ రాష్ట్రంలో తిరుగుబాటుదారులు విమానాల ద్వారా సముద్ర మార్గాన దిగి దాడిని ప్రారంభించారని తిరుగుబాటుదారులు మరియు ప్రభుత్వ సైన్యాలమధ్య సంకుల సమరం సాగుతున్నదని క్యూబా ప్రభుత్వం ధ్రువపరచినది.

తూర్పు క్యూబా నగరం శాంటియాగో తిరుగుబాటు దార్ల వశమైనదని క్యూబా రక్షణమంత్రి మేజర్ రావుల్ కాస్ట్రో పట్టుబడినాడని సమితి వర్గాలు తెలుపుతున్నాయి. మేజర్ కాస్ట్రో క్యూబా ప్రధాని సోదరుడు.

హవానా వీధులలోగూడా పోరాటం ప్రారంభమైనది.

న్యూయార్క్ మైమిలలోని తిరుగుబాటుదారుల వర్గాలు ఈ వార్తను తొలుత వెల్లడిచేసినవి.

క్యూబా తిరుగుబాటుదారుల కాశ్చాత్యక ప్రభుత్వ అధ్యక్షుడున్ డాక్టర్ జోసెమిరో కార్డోను ఇక్కడి నుండి చేసిన ప్రకటనలో ఫెడరల్ కాస్ట్రో పరిపాలన నుండి అంతర్జాతీయ కమ్యూనిజం పిడికిలి నుండి తమ మాతృభూమినివిముక్తం చేయబడగలదని పేర్కొన్నాడు.

క్యూబాలోని తూర్పు రాష్ట్రమగు ఓరియంట్‌లో తిరుగుబాటు దారుల దళాలు దిగి యుద్ధం చేస్తున్నాయి ఈ తిరుగుబాటుదారుల సైన్యాలు నాలుగు ప్రదేశాలలో దిగినాయని తెలుస్తున్నది. హవానాకు ఆగ్నేయముగా 90 మైళ్ళదూరములో ఈ తిరుగుబాటు దళాలు దిగాయి. క్యూబాలోని రహస్య ఉద్యమకారులకు గూడా తిరుగుబాటుకు పిలుపు ఇవ్వబడినది.

వారము రోజుల క్రితమే కాస్ట్రో ప్రభుత్వముపై తిరుగుబాటుకు పథకము వేయబడిందట. 1959 జనవరిలో కాస్ట్రో ప్రభుత్వం అధికారములోకి వచ్చింది. హవానాతో ఇతర ప్రాంతాలకుగల టెలిఫోన్ సంబంధాలు సక్రమ స్థితిలో లేవని తిరుగుబాటుదారులు ఎక్కువ ప్రతిఘటనను ఎదుర్కొనకుండానే పురోగమిస్తున్నారని న్యూయార్క్ రేడియో ప్రకటిస్తున్నది.

నిన్న క్యూబాపై జరిపిన దాడిలో ఆరు విమానాలు పాల్గొన్నాయని క్యూబన్ రెవల్యూషనరీ కౌన్సిల్ ప్రకటించింది.

దక్షిణ క్యూబాలో తిరుగుబాటుదారులు ప్రవేశించినట్టు వారితో ప్రభుత్వ సైన్యాలు తలపడుతున్నటుల ఫిడెల్ కాస్ట్రో నేడు రేడియో ప్రకటన చేశాడు. ఈ తిరుగుబాటుదారులు ఫ్లోరిడా మరియు గౌటెమాలా నుండి వచ్చారట. వీరికి యునైటెడ్ స్టేట్సు సామ్రాజ్యవాద ప్రభుత్వం తోడ్పడుతున్నదని కాస్ట్రో ఆరోపించాడు.

మాంబళం ఆంధ్ర బ్యాంకు ఏజెంటు హత్యకేసు

నేరస్థుని ఉరితీత

మద్రాసు, ఏప్రిల్ 17

మాంబళంలోని ఆంధ్రబ్యాంకు ఏజెంటు సూర్యనారాయణను 1958 నవంబర్‌లో హత్యచేసిన నేరంపై మద్రాస్ సెంట్రల్ జైలులో విజయకుమార్ అను 30 సంవత్సరాల వయస్సుగల సినిమా ఎక్స్‌ట్రా నేటి ఉదయం ఉరితీయబడినాడు.

ఈ హత్యకేసులో నేరస్థులుగా నిర్ణయించబడిన ముగ్గురు సందితులలో విజయకుమార్ రెండవవాడు. ఈతను పెట్టుకున్న దయాభిక్ష దరఖాస్తు గవర్నర్ చే నిరాకరింపబడింది.

కేరళ స్పీకర్ మృతి

త్రివేంద్రమ్, ఏప్రిల్ 17

కేరళ శాసనసభ స్పీకర్ కె ఎం. సీతిసాహెబ్ నేడు మరణించాడు

కొన్నాళ్ళనుండిసీతిసాహెబ్ అస్వస్థతగా ఉన్నాడు. నేటిఉదయం వీరి తుదిశ్వాస పూర్తిగా చెడిపోయి ఈసాయంత్రం 4-30నిముషాలకు చనిపోయాడు. వీరివయస్సు 62 సంవత్సరాలు. వీరికి భార్య ఒక కుమారుడు ముగ్గురు కూతుళ్ళు కలరు.

త్రివేంద్రంలో కుటుంబ నియంత్రణ

త్రివేంద్రం, ఏప్రిల్ 17

త్రివేంద్రం నగరంలో చాదాపు 72 శాతం దంపతులు కుటుంబ నియంత్రణాన్ని కోరుతున్నారని ఈ మధ్య జరిపిన పైలెట్ సర్వేవల్ల తేలినది. కాని కుటుంబ నియంత్రణ విజ్ఞానము బాగా తెలిసినవారు త్రివేంద్రం జనాభాలో 8 శాతం మాత్రమే ఉన్నారని ఈ సర్వేవల్ల లెక్కకట్టబడినది.

హిందుస్థాన్ షిప్‌యార్డు కార్మికుల పని మానివేత

వాల్తేరు, ఏప్రిల్ 17

నిన్న స్టేట్ ఆఫ్ పంజాబ్ నౌకల ప్రవేశోత్సవం జరిగినందర్భంగా మేనేజిమెంటువారు తమకు సెలవు ఇవ్వనందుకు హిందుస్థాన్ షిప్‌యార్డు కార్మికులు ఆక్షేపణ సూచకంగా నేడు పని మానివేశారు.

సమితితో సహకరించడానికికసవుబుసమ్మతి

సైనికపునర్ నిర్మాణం మాత్రం తన అధికారానికి లోబడి జరుగాలట

లియోపాల్డువిల్లి, ఏప్రిల్ 17

ఐక్యరాజ్యసమితితో కాంగో ప్రభుత్వం సహకరించగలదని కాంగో అధ్యక్షులు కసవుబు నేడు ప్రకటించాడు.

గతమార్చిలో మటాడి రేవువద్ద కాంగో మరియు సమితి సైన్యాలు ఘర్షణపడిన తర్వాత కసవుబు ఇట్టి ప్రకటనచేయడం ఇదేమొదలు. నేడు దౌత్యవర్గాల ప్రతినిధులను పత్రికల వారిని పిలచి కసవుబు ఈనిర్ణయాన్ని వెల్లడించాడు. ఐక్యరాజ్యసమితి ప్రభుత్వనిర్వహణలోను సాంకేతిక విషయాలలోను కాంగో జాతీయులకు శిక్షణ ఇవ్వగలదనితెలియుతూ కాంగో సైన్యాన్ని సమితి పునర్నిర్మించగలదని ఐతే ఈ సైనిక పునర్నిర్మాణం తన అధికారానికి లోబడి జరుగాలని కసవుబు కోరాడు.

కేంద్ర హిందీ డైరెక్టరేట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

హిందీ అభివృద్ధి, ప్రచారంకోసమై ఏర్పడిన కేంద్రీ హిందీ డైరెక్టరేటు వారు ఫైళ్ళలో నోట్సువ్రాయడము మొదలయిన పనిలాంటి ఇకముందు హిందీలోనే నిర్వహిస్తూ, హిందీని వాడడంలో యితరులకు వరవడిపెట్టాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆ డైరెక్టరేటుకు ఉత్తర్వులు జారీ చేసింది.

హిందీఅభివృద్ధి ప్రచారానికి కృషి చేస్తున్న సంస్థలు, హిందీ విద్వాంసులు కేంద్రీ హిందీ డైరెక్టరేటుకు ఎప్పుడయినా ఇంగ్లీషులో ఉత్తరాలు వ్రాయడం తటస్థించినప్పటికీ డైరెక్టరేటువారు మాత్రం వారికి హిందీలోనే ఉత్తరాలు వ్రాసి పంపుతూ ఉండాలని యీ ఉత్తర్వులలో ఆశించబడింది

1960 ఏప్రిల్ నాటి రాష్ట్రపతి ఉత్తర్వును అనుసరించి, కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు హిందీలో అందే ఉత్తర్వులన్నిటికీ, హిందీలోనే జవాబులు వ్రాయవలసి ఉంటుంది.

హైకోర్టులలో పనిరోజుల హెచ్చింపు

అపరిష్కృత కేసుల పరిష్కారానికై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

దేశీయాంగ మంత్రిత్వశాఖ పంపిన లేఖను పురస్కరించుకుని, పదిహైకోర్టులు సంవత్సరంలో తమ పనిరోజుల సంఖ్యను 210కి పెంచాయి.

ఆ హైకోర్టులివి; అలహాబాదు ఆంధ్రప్రదేశ్, బొంబాయి, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, పాట్నా, పంజాబు, రాజస్థాన్.

అస్సాం, కలకత్తా, మైసూరు, హైకోర్టులకు సంబంధించి కూడా యీ విషయమై రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేయబడ్డాయి.

హైకోర్టులలో అపరిష్కృతంగా వున్న కేసులను పరిష్కరించేందుకుగాను హైకోర్టుల పనిరోజుల సంఖ్యను పాలుకు 210 రోజులకు పెంచాలని కొద్దికాలంక్రితం, రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, న్యాయశాఖా మంత్రులూ సిఫార్సుచేశారు. ఇందుకయి ఎక్కువమంది న్యాయమూర్తులను (1960 లో 29 మంది) కూడా నియమించారు.

1961 డిసెంబర్ 31వ తేదీన వివిధ హైకోర్టులలో అపరిష్కృతంగావున్న కేసుల సంఖ్యా వివరాలిచ్చి: అలహాబాదు-47969; ఆంధ్రప్రదేశ్- 21248 అస్సాం- 603, బొంబాయి- 12920, కలకత్తా- 27154, గుజరాత్- 4837, కేరళ-14986, మధ్యప్రదేశ్- 5414, మద్రాసు-18807, మైసూరు- 8308, ఒరిస్సా- 1870, పాట్నా- 8240, పంజాబు- 12779, రాజస్థాన్- 7288, జమ్మూ- కాశ్మీరు- 446.

అందరి సమ్మతితో సాగేపాలనే పంచాయత్ రాజ్

గ్రామాలలోని అంగబలాన్ని వినియోగించుకొనడమే నేటి ప్రధాన సమస్య అని మంత్రి శ్రీ పి. రంగారెడ్డి

సర్వోదయపురం, ఏప్రిల్ 17

18వ అఖిలభారత సర్వోదయ సమ్మేళన అధ్వర్యంలో నేటిఉదయం ఇక్కడ శ్రీ జయప్రకాశ్ నారాయణ అధ్యక్షతన పంచాయత్‌రాజ్ రెండురోజుల సదస్సు ప్రారంభమైనది.

ఈ సదస్సును కేంద్ర సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే ప్రారంభించారు. సమాజాభివృద్ధి పనులలో ప్రజలు పాల్గొనడం, స్వయం సహాయం, సహకారం స్థానికవనరుల అభివృద్ధి నిటివనరుల నిర్వహణ వీరప్రణ సంతేమం మున్నగు అంశాలు ఈసదస్సులో చర్చింపబడుచున్నాయి.

శ్రీ డే తమ ప్రారంభోపన్యాసములో ఆంధ్రలో పంచాయత్‌రాజ్ విజయవంతముగా అమలు జరుపుగున్నదని బిహార్ ఇందులో కొన్ని లోపాలు ఉన్నటుల ప్రభుత్వ దృష్టికి వచ్చినదని పంచాయత్‌రాజ్ సంస్థల అవసరాల పట్ల అధికారులు అధికశ్రద్ధ చూపడము లేదని తెలుస్తున్నదని అన్నారు. జిల్లా అధికారులు కోరితేనే వారి సహకారాన్ని ఇస్తున్నారని రెండవది జిల్లా పరిషత్తు అధ్యక్షుల శాసన సభ్యులో పార్లమెంటు సభ్యులో కావడము వల్ల ఈ సంస్థలో రాజకీయాలు ప్రవేశిస్తున్నాయన్నారు ఎస్. కె. డే

పంచాయత్ రాజ్ ఆశయము జాతీయ ప్రభుత్వమువలె పరిపత్తుల పాలనను పర్వరచడమై ఉన్నదన్నారు వీరు.

ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన జయప్రకాశ్ నారాయణ పంచాయత్ రాజ్ కార్యక్రమానికి సర్వోదయ కార్యక్రమానికి చాలా సాన్నిహిత్యం ఉన్నదని పంచాయత్ రాజ్ విజయవంతమైతేనే సర్వోదయ ఉద్యమం దాని లక్ష్యాన్ని సాధించగలదని వచించారు. మధ్యాహ్న సమావేశంలో ఎజెండాలోని రెండు అంశాలపై గ్రూపువారీ చర్చలు జరిగాయి.

తొలుత రాష్ట్ర ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రసంగిస్తూ పంచాయత్‌రాజ్ అంటే గ్రామ స్వరాజ్యమని అందరి సమ్మతితోసాగేపరిపాలన అని వర్ణించారు తెలంగాణాలో జరిగిన పంచాయత్ ఎన్నికలలో 76 శాతము స్థానాలకు పోటీలేకుండా అభ్యర్థులు ఎన్నుకోబడినారని ఆంధ్రప్రాంతములో పంచాయతీలందు 48 శాతము స్థానాలకు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నుకోబడినారని తెలిపారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామసభల గూడా ప్రవేశ పెట్టదలుస్తున్నదన్నారు. గ్రామాలలో లభించే అంగబలాన్ని వినియోగించుకొనడం నేడు ప్రధాన సమస్యగా ఉన్నదన్నారు. గ్రామాలలో ఉన్నవారు వీరప్రణజల పరిస్థితిని బాగుపరచడానికి తోడ్పడాలని కోరారు.

ప్రతి జిల్లాలో ఒక పరిశ్రమ

ఖాది, గ్రామోద్యోగ పరిశ్రమల సంఘంచే విస్తృత పథకం

హైదరాబాద్, ఏప్రిల్ 17

ప్రతిజిల్లా (జిల్లాపరిషత్తు)లో ఒక పరిశ్రమను స్థాపించనుద్దేశించిన విస్తృత పథకాన్నొకదానిని ఆంధ్రప్రదేశ్ ఖాది గ్రామోద్యోగ పరిశ్రమల సంఘము పరిశీలించుచున్నది

1961-62లో ఖాది కమిషన్ నుండి నూతన పథకాలకై రాష్ట్రమునకు రు. 95 లక్షల కేటాయింపు జరుగుతుందని ఖాది, గ్రామోద్యోగ పరిశ్రమల సంఘ సభ్యులు ఒకరన్నారు

దంపుడుబియ్యము, నూనె పరిశ్రమ, సబ్బు ఉత్పత్తి, కాటిబెల్లము, పరిశ్రమ, చర్మపరిశ్రమ, కాలిజోళ్ళ పరిశ్రమ, అగ్గిపెట్టెల పరిశ్రమలతో గూడి మొత్తం 18 గ్రామ పరిశ్రమలను, ఖాదీని అభివృద్ధి సరచుటకై ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల సంఘం గ్రామీణుల రూపములోను, ఋణరూపంలోను సహాయ పడుతుంది.

పంచాయత్ ప్రాంతాలలోశాఖలు కలిగిన ఒక పరిశ్రమ కనీసము ప్రతి జిల్లాలో యేర్పాటు చేయాలని యీ సంఘం సంకల్పించింది.

పరిశ్రమలలో అవినీతి, నిర్వహణలోపాలు వుండకుండా ప్రభుత్వ పథకాన లక్ష్యం, గ్రామోద్యోగ పరిశ్రమల శాఖ మరియు గ్రామోద్యోగ పరిశ్రమల సంఘమునకు చెందిన అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలియుచున్నది.

అఖిలభారత సేవాదళ ర్యాలీ

అక్టోబరు మాసమునకు వాయిదా పడిందట

హైదరాబాద్, ఏప్రిల్ 19

మే 19 నుండి 21 వరకు బొంబాయిలో జరుగనున్న అఖిలభారతసేవాదళము రెండవర్యాలీ అక్టోబరు మాసమునకు వాయిదా వేయబడిందని నిన్న ఆంధ్రప్రదేశ్ సేవాదళము నిర్వాహకుడు శ్రీ ఎం. సత్యనారాయణ వెల్లడించారు.

జిల్లాలకు చెందిన సేవాదళ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు, డి.సి.సి. అధ్యక్షులు ర్యాలీలో పాల్గొనుటకు విజ్ఞాపన పత్రములను మళ్ళీ తెలియజేయువరకు సమర్పించ నవసరములేదని శ్రీ సత్యనారాయణ తెలిపారు.

విజ్ఞాన కళాకేంద్రం, ఫీలుఖానా, హైదరాబాదువారి సహాయార్థం

శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి, విజయవాడ (శ్రీ పి. సూరిబాబు, శ్రీ రాజేశ్వరి, శ్రీ సూరవరపు వెంకటేశ్వర్లు వగైరా) వారు సమర్పించు

చింతామణి

హైదరాబాదు ఎగ్జిబిషన్ థియేటర్‌లో

యీ రోజు రాత్రి 9 గంటలకు

రేట్లు: రు. 5/- రు. 3/- రు. 2/- రు. 1/-

(ఉదయం 9 గం. నుండి హాలువద్ద టిక్కెట్లు అమ్మబడును.)

టిక్కెట్లు దొరుకు స్థలములు:-

1. విజ్ఞాన కళాకేంద్రము: ఫీలుఖానా, హైదరాబాద్ ఫోన్: నెం. 6537
2. కింగ్స్‌వే స్టోర్స్, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ ఫోన్: నెం. 6358

బస్సురూట్లు జాతీయం చేయబడిన జిల్లాల్లోని ఆపరేటర్లు

లఘుపరిశ్రమలకు పూనుకోవలసిందిగా మంత్రి శ్రీ లక్ష్మణ్ హితవు

హైదరాబాద్, ఏప్రిల్ 17

రాష్ట్రప్రభుత్వము జిల్లాలలో బస్సు రూట్లను జాతీయ మొనర్చుటముతో రీజనల్‌గా తయారవుతున్న ప్రైవేట్ బస్సు ఆపరేటర్లకు లఘుపరిశ్రమలు నెలకొల్పవలసిందని రాష్ట్ర లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సలహా ఇచ్చారు.

లఘుపరిశ్రమలమంత్రి బస్సురూట్లు జాతీయమైన జిల్లాలలో యిటీవల పర్యటన చేసిన సమయములో యీ ఆపరేటర్లు ఆయనను కలుసుకొని లఘుపరిశ్రమలవల్ల లభ్ధపరిహించవలసిందిగా కోరారు.

నిన్న కొండాలక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ బస్సు ఆపరేటర్ల వద్ద లఘుపరిశ్రమలు ప్రారంభించడానికి అవసరమయ్యే డబ్బు వున్నదని వారు యీ ప్రతిపాదనపట్ల మంచి కుతూహలాన్ని కలిగి వున్నారని వారు మళ్ళీ వ్యవసాయ రంగములో ప్రవేశించడానికి ఇష్టపడటము లేదన్నారు. తమను కలుసుకొన్న ఆపరేటర్లలో కొంతమందిని యీ ప్రతిపాదనకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించడానికి హైద్రాబాదు కు రమ్మని ఆహ్వానించినట్లు ఆయన వివరించారు.

నెహ్రూతో దలైలామా మంతనాలు

టిబెటన్ కాందిశీకుల పునరావాసాన్ని గూర్చి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

దలైలామా నిన్న సాయంత్రము భారత ప్రధాని శ్రీ నెహ్రూతో కలిసి 90 నిమిషాలపాటు మంతనాలు జరిపారు. విదేశాంగ వ్యవహారశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎస్. మహాజన్ కూడా యీ చర్చల్లో పాల్గొన్నారు.

భారతదేశానికి వచ్చిన టిబెటన్ కాందిశీకుల పునరావాసం విషయములో దలైలామా – నెహ్రూలు చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతము ఇండియాలో ఉనుకున్న టిబెటన్ శిక్షణతు విద్యా వైద్యాలు ఏర్పాటు కావడము అవసరమని దలైలామా కోరారు.

నెహ్రూతో తనలో యీ చర్చలు జరిగాయి. చర్చల అనంతరము దలైలామా రిలియస్ వ్యవహారాలలో జయటికివచ్చారు. టిబెటన్ హోంమంత్రి శ్రీ లాల్ తాండర్ శాస్త్రికూడా కలుస్తారు.

స్టేట్ ఆఫ్ పంజాబ్ నౌక

రాష్ట్రగవర్నర్ చే జలప్రవేశోత్సవం

విశాఖపట్టణం, ఏప్రిల్ 17

రాష్ట్రగవర్నర్ భీమ్‌సేన్ సచార్ నేటి ఉదయము స్టేట్ ఆఫ్ పంజాబ్ అను 12,800 టన్నుల నౌకకు జలప్రవేశోత్సవము చేశారు. ఈ నౌక హిందుస్థాన్ షిప్‌యార్డులో ఈస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్‌కై నిర్మించబడినది.

4 వ సంయుక్త వారము

లలితకళానికేతన్

భక్త

జయదేవ

(తెలుగు)

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30.

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 6-15, 9-30.

మరియు రామా- వరంగల్

(Trupix) విజయ విడుదల.

నేటి నుండి 23 వరకు

మ్యాట్నీషో 2-30 గం॥

A. V. M. ప్రొడక్షన్స్ వారి

వదిన

కా॥ సావిత్రి, వాగేశ్వర్ రావు, రేలంగి.

కమల్ టాకీస్

చాదర్ ఘాట్.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35281

8 ఏప్రిల్ 1961

మంగళవారము

దక్షిణ ఆఫ్రికా జాతి విద్వేషము

దక్షిణ ఆఫ్రికా అవలంబించుచున్న జాతి విచక్షణా విధానములను ఖండించు చు కామన్వెల్తు దేశాల ప్రధానుల సమావేశము తరువాత ఐక్యరాజ్య సమితిలో నొక తీర్మానము ఆమోదించబడియుండెను. ఈ తీర్మానమునకు ఇంగ్లండు తోడ్పాటు కూడా లభించుట అంతఆశ్చర్యమును, హర్షమును కలిగించినది

కొద్ది రోజుల క్రిందట జరిగిన కామన్వెల్తు దేశాల ప్రధానుల సమావేశము దక్షిణ ఆఫ్రికా అనుసరించుచున్న జాతివిచక్షణా విధానము యెడ ఖచ్చితమైన వైఖరిని అనుసరించినదని చెప్పవచ్చును. కామన్వెల్తు సభ్యురాలైన దక్షిణ ఆఫ్రికా అనుసరించుచున్న జాతి విద్వేషపూరిత విధానాలను ఖండించుటకు కామన్వెల్తు ప్రధానుల సమావేశములో యింతకు పూర్వము ఇండియా మొదలైన దేశాలచే కొన్ని ప్రయత్నాలు జరిగినప్పటికిని ఫలితాలుకనుపించి యుండలేదు. ఈ సంవత్సరపు సమావేశములో తిరిగి సమస్యనుదాటించివేయు ప్రయత్నాలు సాగలేదు. దక్షిణఆఫ్రికా యొక్క మొండి పట్టుదలను అమానుషమైన, అనాగరికమైన జాతి విచక్షణను తీవ్రముగా కామన్వెల్తు ప్రధానుల సమావేశములో అత్యధికులు ఖండించినారు. తత్ఫలితముగా దక్షిణ ఆఫ్రికా కామన్వెల్తు సభ్యత్వమును ఉపసంహరించు కొనుటకు నిశ్చయించుకొన్నది. మన ప్రధాని శ్రీ జవహర్ లాల్ గారు వ్యాఖ్యానించినట్లు దక్షిణ ఆఫ్రికా నిష్క్రమణము కామన్వెల్తును మరింత పటిష్ఠము గావించినది.

ఐక్యరాజ్య సమితి ఖండించినను, కామన్వెల్తు ప్రధానులు గర్హించి నప్పటికిని దక్షిణాఫ్రికాలోని వెర్వోర్డు ప్రభుత్వమునకు జ్ఞానోదయము కలుగు సూచనలు కనుపించుటలేదు. వెర్వోర్డు ప్రభుత్వము యొక్క తలబిరుసుతనము, మూర్ఖత్వము దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వమునకు యే మాత్రమును లాభదాయకము కాదు. ప్రస్తుతము దక్షిణ ఆఫ్రికాలోని తెల్లవారి ప్రభుత్వమునకు మెజారిటీ ప్రజలైన ఆఫ్రికనుల మరియు యితర జాతీయుల సహాయ సానుభూతులు యెంతమాత్రమును లేవని చెప్పవలెను. ఆంగ్లేయేతరులకు ముఖ్యముగా ఆఫ్రికనులు, భారతీయులు మొదలైన నల్లవారికి వ్యతిరేకముగా వెర్వోర్డు ప్రభుత్వము అసభ్యమైన జాతి విచక్షణా విధానమును అవలంబించుచున్నది. నల్లవారికి పౌరసత్వపు హక్కులు కూడా నిరాకరించబడుచున్నవి. ఎన్నో సంవత్సరాల క్రిందట గాంధీమహాత్ముడు ప్రారంభించిన స్వాతంత్ర్యోద్యమము నేటికిని దక్షిణఆఫ్రికాలో కొనసాగుచున్నది. అచటి ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి జ్వాలలు చెలరేగుచున్నవి. దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వము అక్కడి ప్రజల వొత్తిడికిలొంగక తప్పని పరిస్థితి యేర్పడగలదని భావించవచ్చును.

జాతి విచక్షణా విధానము కేవలము దక్షిణాఫ్రికా ఆంతరంగిక వ్యవహారము కాదు. అందువలన దక్షిణ ఆఫ్రికా తన విధానాలను మార్చుకొనుటకు వీలుగా ఐక్యరాజ్య సమితిలోని సభ్యదేశాలు వేరువేరుగా, ఉమ్మడిగా అవసరమైన ఆంక్షలను విధించవలయునని, చర్యలను గైకొనవలయునని సర్వ సభ్య సమావేశములో ఒక తీర్మానము ఆమోదించబడినది. ఈ తీర్మానము ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సమావేశములో భారత దేశము, మలయా, సిలోన్, అఫ్ఘనిస్తాన్ మరియు ఇండోనీషియాలచే ప్రతిపాదించబడినది నూరుమంది సభ్యులలో తొంబది యారు మంది తీర్మానమును బలపరచినారు. ఐక్యరాజ్య సమితిలో ఆసియా ఆఫ్రికా దేశాలకు ఇది అఖండ విజయమని చెప్పవచ్చును. ఈ తీర్మానము సరిగా అమలుజరిగి సత్ఫలితమును ఇవ్వగలదని ఆశించు చున్నాము.

పాకిస్థాన్‌కు చక్కెర ఎగుమతికై ఆలోచన

ఇంకా పాక్ ప్రభుత్వజవాబు రాలేదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

భారత దేశంలో ఉత్పత్తి అయిన చక్కెరను పాకిస్థాన్‌కు ఎగుమతి చేసే విషయమయి ఉభయ ప్రభుత్వాలూ ఆలోచిస్తున్నాయని నేడు లోకసభలో ఆహార శాఖ డిప్యూటి మంత్రి ఎ ఎం. థామస్ తెలిపారు

పాకిస్థాన్‌కు ఏటా లక్షటన్నుల చక్కెర అవసరమవుతున్నది.

ఇండో-పాకిస్థాన్ వాణిజ్య ఒప్పందం గురించి గత మార్చిలో కరాచీలో సంప్రదింపులుజరిగినప్పుడుయీచక్కెర ఎగుమతిని గురించి కూడా మాట్లాడడం జరిగిందనీ అయితే ఇంకా పాకిస్థాన్ ప్రభుత్వం నుండి జవాబు రాలేదనీ థామస్ అన్నారు.

ప్రపంచ మార్కెట్లలో చక్కెరధర అనేకసార్లు తక్కువగా ఉన్నందున మన దేశంనుండి పాకిస్థాన్‌కు చక్కెర సప్లయిచేసే రేటువల్ల నష్టం వస్తుందా అని శ్రీ పి. సి. బరూచాప్రశ్నించగా ఆహార మంత్రి శ్రీ పాటిల్ కల్పించుకొని పాకిస్థాన్‌లో కూడా చక్కెర ఉత్పత్తి ఖర్చు మన దేశంలో వలెనే ఉందనీ కాబట్టి ఆ ప్రాతిపదికపై సప్లయి చేస్తే లాభమూ ఉండదు. నష్టమూ ఉండదనీ అన్నారు

మనచక్కెరను పాకిస్థాన్‌కుసప్లయి చేసేట్లయితే ఉభయ దేశాల మధ్య సంబంధాలు ఏమైనా తియ్యబడుతాయా అని శ్రీ డి. సి. శర్మ అడిగారు. సభవారు గొల్లున నవ్వారు.

శ్రీ పాటిల్ జవాబిస్తూ యీ ఒప్పందాలన్నీ ఆహారశాఖతో చర్చింపబడవనీ విదేశాంగ శాఖతో చర్చింపబడుతాయనీ అన్నారు.

తజిక్ భాషలో టాగూర్ నవల ప్రచురణ

స్టాలినాబాదు, ఏప్రిల్ 17

మహాకవి రవీంద్రనాథ్ టాగూర్ శత జయంత్యుత్సవ సందర్భంగా స్టాలినాబాద్‌లో టాగూర్ నవల "గోరా" తజిక్ భాషలో ప్రచురించబడింది. ఆధునిక తజిక్ సాహిత్య పితామహుడు సద్రిద్దిన్ ఐనీ కుమారైతో ఖలీదా ఐనీ యీ నవలను అనువదించారు.

తజికిస్తాన్ లోటాగూర్ గ్రంథాలకు గొప్పప్రజాదరణవుంది. గతపదేళ్ళలో స్థానిక ప్రచురణ కర్తలు, టాగూర్ నవల "నౌకాభంగం", కథలు, తదితర రచనలను ప్రచురించారు.

తజిక్ ప్రజలు మే నెలారంభంలో టాగూర్ శతజయంత్యుత్సవాన్ని జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు.

అన్ని పక్షాల్లోని అభ్యుదయవాద శక్తులతో ఐక్యత

భారత కమ్యూనిస్టుపార్టీ ముందు కార్యక్రమాన్ని గూర్చి శ్రీ అజయఘోష్

బొంబాయి నగర్, ఏప్రిల్ 17

కాంగ్రెసుతో సహా అన్ని పక్షాల్లోనూ ఉన్న అభ్యుదయవాద శక్తులన్నీ కలిసి ఒక ఫ్రంట్‌గా ఏర్పడి దేశాభ్యుదయానికి పాటు పడాలని నిన్న జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ విచ్ఛిన్నమై పోతుందంటూ బూర్జువా పత్రికలు వ్రాయనీ అయినా అలా వ్రాయడం యిది క్రొత్తకాదనీ ఇది అఖరు కూడా కాదనీ శ్రీ అజయఘోష్ ప్రస్తావించారు. తమలో తమకు అభిప్రాయ భేదాలున్న మాట వాస్తవమనీ వాటిని చర్చలద్వారా పరిష్కరించుకొన్నామనీ దేశ సమస్యల పరిష్కారానికి వెదుకవలసిన మార్గాల విషయంలోనే అభిప్రాయ భేదాలు ఉన్నాయనీ శ్రీ అజయఘోష్ ప్రస్తావించారు. బహుకాలం తర్జన భర్జనల తర్వాత అభిప్రాయ భేదాలు పోగొట్టుకొని ఏకగ్రీవంగా పార్టీ నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందనీ యికపై పార్టీ ప్రజాభ్యుదయ కార్యకలాపాల్లోపాల్గొనుటకు వీలుగా తీసుకున్న నిర్ణయాలు అమలు జరుపబడుతాయనీ శ్రీ అజయఘోష్ అన్నారు.

గతరాత్రి జరిగిన ప్రచండమైన బహిరంగసభతో భారత కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ ముగిసింది. ఈ మహాసభలో ప్రధాన కార్యదర్శి అజయఘోష్, ఇతర కమ్యూనిస్టు నాయకులు, రష్యా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సుస్లోవ్ మరియు విదేశీ సౌహార్ద ప్రతినిధులు కూడా ప్రసంగించారు. అంతకు మునుపు మైదానమంతా ఉత్సాహంతో నిండిపోయి వున్నది. కార్మికులు, కర్షకులు, కమ్యూనిస్టులు, పార్టీ అభిమానులు మొత్తం 60 వేల మంది హాజరైనట్లు అంచనా వేయబడింది.

అధ్యక్షవర్గ సంఘాధ్యక్షుడు శ్రీ చంద్రరాజేశ్వరరావు స్వాగతోపన్యాసమిస్తూ పార్టీకి విశాలంగాను మహాసభకు ఖర్చుకూడా 8 లక్షలు వసూలైనట్లు ప్రకటించారు.

భారత కమ్యూనిస్టు పార్టీకి తిరిగి కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ అజయఘోష్ తన ప్రసంగంలో గత 18 వ్వర సంవత్సరాల స్వాతంత్ర్యాసుఖవాన్ని పేర్కొని దేశంలో కొంతైనా అభివృద్ధి చెందిన మాట వాస్తవమన్నారు. అయితే ప్రజావసరాల దృష్ట్యా యీ అభివృద్ధి తగినంతగా లేదనీ స్వాతంత్ర్యాత్పూర్వం కాంగ్రెసు నాయకులు కావించిన వాగ్దానాలను వారు నిలబెట్టుకొని ఉన్నట్లయితే దేశం సాధించిన ప్రగతి యిబ్బడి ముబ్బడిగా ఉండేదన్నారు.

కేరళలో కమ్యూనిస్టు మంత్రి వర్గాన్ని పదవీభ్రష్టంచేసిన సంఘటనను పేర్కొని శ్రీ అజయఘోష్ అక్కడ కమ్యూనిస్టు మంత్రివర్గం కచ్చితమైన పార్టీ కార్యక్రమాన్నేమీ అమలులో పెట్టలేక కాంగ్రెసు కార్యక్రమాన్నే అమలులోకితెస్తూవచ్చిందనీ కాంగ్రెస్ నిర్ణయాలను అనుసరించేప్రజాభ్యుదయ కార్యక్రమాలను చేపట్టిందనీ అయినప్పటికీ కమ్యూనిస్టుప్రభుత్వాన్ని అక్కడ కొనసాగనిస్తే ఆ "వ్యాధి" ఇతరరాష్ట్రాలకు కూడా ప్రాకుతుందని కాంగ్రెసు నాయకులు కొందరు భీతిల్లారనీ అన్నారు.

శ్రీ అజయఘోష్ కాంగ్రెసు వాదులలోను, వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రులలోను ఉన్న కీచులాటలను కూడా తన ప్రసంగములో పేర్కొన్నారు. దేశాన్ని ఒక కార్యక్రమం ప్రకారం అభివృద్ధి పరచాలనీ దేశంలో విదేశీ పెట్టుబడి ప్రాబల్యము తొలగించి స్వావలంబన రంగాన్ని విస్తరించాలనీ అభిప్రాయం వెల్లడించారు.

జాతీయ పునర్నిర్మాణానికి కమ్యూనిస్టు పార్టీ ఒకనిర్దిష్టకార్యక్రమం చూపగలదని శ్రీ ఘోష్ ప్రకటించారు. దేశాభ్యుదయ సాధనకై కాంగ్రెసులోను యితరపక్షాలలోను ఉన్న అభ్యుదయ కాముకులందరనూ ఒక ఫ్రంట్‌గా ఏర్పాటు చేసి యిందుకు పని చేయాలని శ్రీ ఘోష్ భావించారు. ప్రజాస్వామ్యపూర్వకమయిన అభివృద్ధి కార్యక్రమమైతేనే యీనాడు దేశభక్తిగల శక్తులన్నీ సమైక్యము కాగలవు. అటువంటి అభివృద్ధి కార్యక్రమానికే కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తూ అలాంటి శక్తులన్నింటితోనూ కలిసి కృషి చేస్తుంది. ఐక్యతతోనే బ్రిటిష్ వారిని వెడలగొట్టాం మళ్ళీ ఐక్యతతోనే ప్రజాభ్యుదయం సాధిస్తాం అని శ్రీ అజయఘోష్ పేర్కొన్నారు.

శ్రీయుతులు ముహమ్మద్ అహ్మద్, ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్, ఎస్. ఏ. డాంగే, భూపేష్‌గుప్త, జ్యోతిబాసు తదితరులు కూడా బహిరంగ సభలో ప్రసంగించారు.

రష్యాకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి సుస్లోవ్ రష్యన్ భాషలో ప్రసంగిస్తూ తన పర్యటనలో తాను ఢిల్లీ, హైద్రాబాద్, విజయవాడలను మాత్రమే సందర్శించి నప్పటికీ భారతీయ ప్రజానీకం దేశ పర్యవేక్షణాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు గమనించానని కృషి విజయవంతం కావాలని ఆశిస్తున్నానని అన్నాడు. రష్యాలో సోషలిస్టు విధానంవల్లనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించబడిందనీ యీవాదు ప్రపంచంలో యుద్ధముంటే మానవజాతి సర్వనాశనమేనని అందుకు రష్యా అనుమతించదనీ సుస్లోవ్ అన్నాడు.

కొత్త జాతీయ మండలి

నిన్న ఇక్కడ ఎన్నికైన భారత కమ్యూనిస్టుపార్టీ నూతన జాతీయ మండలిలో పార్టీ అగ్రనాయకులందరకు, పాత జాతీయ కౌన్సిల్‌లోని వారు 90 శాతం మందికి అవకాశం ఇవ్వబడింది: నూతన జాతీయ మండలిలో ఉన్న అగ్రనాయకులు వీరు:

అజయఘోష్, ఎస్. ఏ. డాంగే, ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, బి. టి. రణదివే, పి. సి. జోషి, మాకినేని బసవపున్నయ్య, జడ్. ఏ అహ్మద్, ఎ. కె. గోపాలన్, భూపేష్ గుప్త, హజారీలాల్, రమేశ్ చంద్ర, జగత్ సింగ్ లాల్‌పురీ, రేణు చక్రవర్తి, సజ్జాద్ జహీర్.

ఆయా రాష్ట్రాలనుండి జాతీయ మండలిలోకి ఎన్నికైన ప్రతినిధుల సంఖ్య వారిలో ప్రముఖుల పేర్లు ఇవి:

ఆంధ్ర-(మొత్తం 15) పి. సుందరయ్య, పి. రాజేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, టి. నాగిరెడ్డి; కేరళ (15)-ఎం.ఎన్. గోవిందన్ నాయర్, పి. అచ్యుతమీనన్, ఇ. కె. ఇంబిచి బావా; తమిళనాడు (10)-పి. రామ్మూర్తి, పార్వతీకృష్ణన్; పశ్చిమ బెంగాల్ (12)-జ్యోతిబాసు, ముజఫర్ అహ్మద్, హరికిషన్, దేవరాజ్ గుప్త, హిరేన్ ముఖర్జీ, సోమనాథ లాహిరీ; పంజాబ్ (6) మహారాష్ట్ర (6)- ఎస్. జి. పర్దేశాయి, వి. డి. చిటాలే; యు. పి. (5), బిహార్ (8), అస్సాం (2), ఢిల్లీ (2), గుజరాత్ (2), హిమాచల్‌ప్రదేశ్ (2), కర్నాటక (2), త్రిపురా (2), మణిపూర్ (2), రాజస్థాన్ (2), మధ్యప్రదేశ్ (2), కేంద్రంనుండి 14 గురు.

ఈ మొత్తం జాతీయ మండలిలో 50 మంది మితవాదులు, 40 మంది అతివాదులు, మిగిలినవారు మధ్యేమార్గవాదులు అని తెలుస్తున్నది.

ఒరిస్సాలో డాక్టర్ల కొరత

800 మందిని పంపవలసిందిగా పశ్చిమ బెంగాల్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ఒరిస్సాలో డాక్టర్ల కొరతను ఎదుర్కొడానికై 800 మంది డాక్టర్లను పంపాల్సిందిగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని ఒరిస్సా ప్రభుత్వం కోరిందని యీవేళ లోకసభలో వైద్యమంత్రి శ్రీ కర్మార్కర్ తెలిపారు.

డాక్టర్ల కొరతను తీర్చేందుకుయిరిపైరైన మెడికలాఫీసర్లను 60 వ సంవత్సరం వచ్చేవరకు నియమించడానికి స్వేచ్ఛయివ్వబడిందనీ, ఒరిస్సాలో వైద్యం చదివిన యువకుల్ని ఆకర్షించేందుకు ఎక్కువజీతం ఇవ్వాలని ప్రకటించబడిందనీ బరంపురములోమూడో ప్రణాళికలో మరో వైద్య కళాశాల ఏర్పాటుచేయాలని ఉద్దేశింపబడుతున్నదనీ కటక్ వైద్య కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ వైద్యావిద్య ప్రవేశానికి వైద్య కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి కూడా ఉద్దేశింపబడిందనీ శ్రీ కర్మార్కర్ తెలిపారు.

మేడ్చల్ సమితి బ్లాక్

అధ్యక్షునిగా శ్రీ యస్. వెంకట్రామారెడ్డి ఎన్నిక

మేడ్చల్, ఏప్రిల్ 17

నిన్న తహశీలు కార్యాలయములో ప్రకటింపబడిన ఫలితము ప్రకారము శ్రీ యస్. వెంకట్రామారెడ్డి (గౌడవిల్లి) ప్రత్యర్థియైన శ్రీ వెంకట్రామారెడ్డి (రావులపోల్) ని రెండు ఓట్ల మెజారిటీతో ఓడించి మేడ్చల్ సమితి బ్లాక్ అధ్యక్షునిగ ఎన్నికయినారు. విజేతల్ని కరదానంతరము మేడ్చల్ సమితి బ్లాక్ ప్రథమ అధ్యక్షులుగా శ్రీ గౌడవిల్లి వెంకట్రామారెడ్డి పదవిని నిర్వహించారు.

టికెట్లులేని ప్రయాణీకుల సంఖ్య ఎక్కువ, అయినా జరిమానాల రాబడి తక్కువ!

1960-61లో భారత రైల్వేల్లో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

భారత రైల్వేల్లో 1960-61 లో (1961 ఫిబ్రవరి ఆఖరువరకు) టికెట్ లేని ప్రయాణీకుల సంఖ్య 8.7 మిలియన్లున్నదనీ అక్రిందచేడు ఈ సంఖ్య 8.4 మిలియన్లు ఉన్నదనీ రైల్వేల డిప్యూటి మంత్రి పానవాజ్‌ఖాన్ నేడు లోకసభలో తెలిపాడు.

టికెట్లు లేని ప్రయాణీకులు ఎక్కువగా ఉత్తర రైల్వేలో కనుగొనబడ్డారట. అక్రిందచేడు యీ అధిక సంఖ్య తూర్పు రైల్వేలో ఉన్నదట.

చెకింగ్ నిమిత్తంపై యీ రెండేళ్ళు కూడా 2.90 కోట్లరూపాయల రైల్వేలు వెచ్చించాయనీ టికెట్లులేని ప్రయాణీకులపై విధించిన జరిమానాల ద్వారా 1959-60 లో 8.4 లక్షలు, 60-61లో 7.8 లక్షలు వసూలయ్యాయనికూడా పానవాజ్‌ఖాన్ తెలిపారు.

1963 నాటికి దక్షిణాఫ్రికాకు విముక్తి

దక్షిణాఫ్రికా దినోత్సవసభలో లిబరల్ పార్టీ సభ్యుని ఆశాభావం

జోహాన్స్‌బర్గ్, ఏప్రిల్ 17

దక్షిణాఫ్రికా అంతటా నిన్న ఆఫ్రికా దినోత్సవము ప్రశాంతముగా జరిగింది. కేప్‌టౌన్‌లో ఒకే ఒక బహిరంగసభ జరిగింది. 5 వేల మంది ఆఫ్రికన్లు, రంగు జాతులవారు హాజరయ్యారు.

లిబరల్ పార్టి సభ్యుడు జోడేనియల్స్ ప్రసంగిస్తూ ఆఫ్రికా 1963 నాటికి స్వాతంత్ర్యము పొందుతుందన్నాడు. ఒక దేశములోనే మరో అంతర్దేశాన్ని తయారుచేసే వెర్వోర్డు పథకాన్ని శ్వేతేతరులు పూర్తిగా త్రోసివేశారని దక్షిణాఫ్రికా అంతా ఒకేజాతి అనీ అన్నారు.

క్యూబాలో సైనిక సమీకరణ

హవానా, ఏప్రిల్ 17

మొన్న తిరుగుబాటుదారుల విమానాలు దాడులు జరిపినప్పటి నుండి క్యూబాలో సైనిక సమీకరణ ప్రారంభమైంది క్యూబన్ ప్రధాని ఫిడల్ కాస్ట్రో యునైటెడ్ స్టేట్స్ ప్రత్యక్ష దురాక్రమణను జరిపిందని నిర్ణయించాడు. అమెరికాపై క్యూబా చేసిన ఫిర్యాదును చర్చించడానికి సమితి రాజకీయ కమిటీ సమావేశమైంది. క్యూబాకు ఎట్టి సహాయం కోరినా తమ దేశం యివ్వడానికి సిద్ధంగా వుందని రష్యా ప్రతినిధి కోరోవ్ ప్రకటించాడు.

రైల్వే స్టేషన్లలో మహాత్ముని పాలరాతి విగ్రహాలు

స్థాపించేందుకు ఆలోచిస్తున్నామని లోక సభలో శ్రీ జగజీవనరాం వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ముఖ్యమైన రైల్వే స్టేషన్లలోను, విశాలముగా ఉన్న స్టేషన్ల ప్రాంగణాల్లోనూ, మహాత్మాగాంధీ పాలరాతి విగ్రహాల్ని స్థాపించే ప్రతిపాదన ఆలోచనలో ఉన్నట్లు రైల్వేల డిప్యూటి మంత్రి పానవాజ్ ఖాన్ నేడు లోకసభలో చెప్పారు.

ఈ పాలరాతి విగ్రహాల స్థాపన నిమిత్తం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌లో మహాత్ముని విగ్రహాల నమూనాల్ని రైల్వేలకు పరిశీలనకై అందజేయాల్సిందిగా జైపూర్ శిల్పి శ్రీ గోపీచంద్ మిశ్రాను అడిగామని కూడా పానవాజ్‌ఖాన్ చెప్పారు. నమూనా ఆమోదింపబడిన పిమ్మట అనంతర చర్యలు గైకొనబడుతాయట.

నమూనాలు పంపాల్సిందిగా అందరు శిల్పులకూ అభ్యర్థనలు పంపలేదా అనీ నమూనాల్ని ఎంపిక చేయడానికి ఒక కమిటీని వేస్తారా అని ప్రశ్నించబడగా రైల్వేల మంత్రి శ్రీ జగజీవనరాం అవిధంగా కూడా చర్యలు తీసుకోబడగలవన్నారు.

మరికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ జగజీవనరాం భారీ ప్రదేశం ఉన్న రైల్వే ప్రాంగణాల్లో మహాత్ముని విగ్రహాల్ని స్థాపించడానికి రైల్వే శాఖ అనుమతి కోరబడిందనీ దానిపై ఆలోచించి రైల్వేశాఖయే స్వయంగా మహాత్ముని బోధనలుకూడా చెక్కించి మహాత్ముని విగ్రహాల్ని స్థాపించడం జరుగుతుందనే అభిప్రాయానికివచ్చిందనీ యిది ఇంకా సూచనప్రతిపాదన స్థాయిలోనే ఉందనీ దీనికై ఆర్థికమైన మంజూరీ గాని అంచనాగాని ఏమీ వేయబడలేదనీ తెలిపారు.

ఇతర నాయకుల విగ్రహాల స్థాపన విషయంకూడా ఆలోచిస్తారా అని ఒకసభ్యుడు ప్రశ్నించగా శ్రీ జగజీవనరాం లేదని జవాబిచ్చారు.

రైలుప్రమాదంలో ఒకని మృతి

8 మందికి గాయాలు

కలకత్తా, ఏప్రిల్ 17

ఎనిమిది అప్ హౌరా-పూరీఎక్స్‌ప్రెస్ యీనెల 15 వ తేదీ అర్ధరాత్రి కంటాయ్ రోడ్డు స్టేషన్ గుండా ప్రయాణంచేస్తుండగా విండోలెవెల్ వద్ద యేర్పడ్డ ఆటంకంవల్ల కొన్ని బోగీలు పట్టాలు తొలగినపడిపోయిన కారణాన ఒక ప్రయాణీకుడు మృతి చెందాడు. మరో 8 మంది గాయపడ్డారు.

జోమో కెన్యాటాను విడుదల చేయాలి

కలోనియల్ స్వాతంత్ర్యం ఉద్యమ మహాసభ డిమాండు

లండన్, ఏప్రిల్ 17

కలోనియల్ స్వాతంత్ర్య ఉద్యమ సంస్థ వార్షిక మహాసభ నిన్న యిక్కడ జరిగినప్పుడు కెన్యాజాతీయ నాయకుడు జోమో కెన్యాటాను (71 వయస్సు) విడుదలచేసి ఆతనిపై అన్ని నిర్బంధాల్ని తొలగించాల్సిందిగా కోరుతూ తీర్మానం చేయబడింది. జోమో కెన్యాటా మావ్ మావ్ ఉద్యమాన్ని నిర్వహించినందుకు నిర్బంధింపబడ్డాడు.

1959 లో 7 సంవత్సరాల శిక్షలో ఐదు సంవత్సరాల శిక్షను అనుభవించిన పిమ్మట విడుదలైన జోమో కెన్యాటాను అప్పటినుండి నిర్బంధంలో ఉంచారు.

కొత్త కెన్యా ప్రభుత్వం పంతొమ్మిదికరంగా పనిచేస్తున్నట్లు సమీప భవిష్యత్తులో కెన్యాటా విడుదల చేయబడవని కెన్యా గవర్నర్ పర్ పాట్రిక్ రెనెవన్ గతవారంలో ప్రకటించి ఉన్నాడు.

విశాఖపట్టణంలో డ్రైడాక్ నిర్మాణం

విదేశీమారకద్రవ్యం లభించినందోడనే పని ప్రారంభిస్తారట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

విశాఖపట్టణములో ఒక డ్రైడాకును నిర్మించుటకై అవసరమగు విదేశీమారకద్రవ్యమునకు ప్రభుత్వము వీలైన అవకాశముల నన్నిటిని వినియోగించుచున్నదని నేడు లోకసభలో రవాణా, రోడ్లు మంత్రి డా॥ సుబ్బరాయన్ తెల్లడించారు.

డ్రైడాక్‌కై రిపైర్ చేయుటకు అంచనాల ప్రకారం రు. 300 లక్షలు ఖర్చు కాగలదని, విదేశీమారకం రు. 78 లక్షల వరకు తెలియనదని, రిపైర్ చేయకముందు విదేశీమారకంలో మొత్తం రు. 49 లక్షలే అవసరమగుతుందని విదేశీమారకం లభించుటతోడనే పని ప్రారంభించబడుతుందనీ డా॥ సుబ్బరాయన్ తెలిపారు.

రిపైర్ చేయబడిన అంచనాలలో రెండు 10 టన్నుల క్రేనులకు, ఒక 40 టన్నుల క్రేనుకు, డ్రైడాక్‌కు మెకానికల్ ఆటోమాటిక్ బిల్లుజాలతో అమర్చుటకు వీలు కల్పించబడింది. మొదట సిద్ధంచేయబడిన పథకములో యివిలేవు అని శ్రీ సుబ్బరాయన్ శ్రీ రామకృష్ణ గుప్తకు తెలిపారు.

నదీజలాల వివాదం:

అంతర్ రాష్ట్ర పంపిణీకై సిద్ధాంతం ఏర్పాటు

అవసరమైతే కేంద్రం ఆలోచిస్తుందని లోకసభలో శ్రీహాథీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కృష్ణా గోదావరీనదీ జలాల పంపిణీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించేందుకు మరికొన్ని చర్యలు కొద్ది రోజుల్లోనే గైకొనబడుతాయని నేడు లోకసభలో ఇరిగేషన్ మంత్రి శ్రీ జైసుఖలాల్ హాథీ ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్ మైసూర్, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఒప్పందానికి రాకపోతే కేంద్రం ఏమి చేయదలిచిందన్న ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ జైసుఖలాల్ హాథీ అవ్వడు తీసుకోవలసిన చర్యను గురించి నిర్ణయిస్తామనీ నదీజలాల సప్లయిని పెంచితే అవకాశాన్ని గురించి ఆలోచిస్తామనీ ఆ తర్వాత కూడా రాష్ట్రాలు సంతృప్తి పడకపోతే ఇంకా మంతనాలు జరుప

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం, ఏప్రిల్ 19

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని 7-00 తె-వా, 7-15 వి ఎస్. అనంతరావు: వీణ 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే). 1-00 మహిళా సమాజం 1-30 కమలాబాయ్ పోత్దార్: ఖయాల్ దేశ 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ విపరలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఘజల్ 7-00 తె-వా, 7-15 బసవేశ్వర్ మహరాజ్ బసవ వచనాలు ప్రసంగము (హిందీ) 7-30 రేడియో వార్తావాహిని 7-40 విరామసంగీతం 7-45 తృతీయ ప్రణాళిక ఆర్థికాభివృద్ధి: జాతీయార్థికాభివృద్ధి- విదేశ సహాయం, ప్రసంగము, ఎ. సాగరాజ్ 7-55 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 ఆంగ్లంలో 8-45 కమలాబాయ్ పోత్దార్: ఖయాల్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 భజన్, మానిక్ వర్మ, లలితా ఫాడేకర్, శాంతా సక్సేనా 10-10 కమలాబాయ్ పోత్దార్: ఖయాల్ భాగేశ్రీ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.09 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.56 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 బి.ఎస్. అనంతరావు: వీణ 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటిక రిశాలు 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం 1-30 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని 7-40 లలిత సంగీతం: జి. మనోహరి 8-00 కవిహృదయం నాటిక రచన: మండపాక రాజేశ్వర శాస్త్రి 8-30 ఎ.ఐ.ఆర్. వాద్యబృందము 8 45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు సమర్పణ: ఎస్. కృష్ణస్వామి 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: జి. మనోహరి 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-50 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఎరుపాలెం, కమ్మంపాడులపై అబ్కారీ అధికార్లదాడి

మధిర, ఏప్రిల్ 17

ఏప్రిల్ 12, 13 తేదీలలో ఎర్రుపాలెం, కమ్మంపాడు, మీనోల్, బనిగళ్ళపాడు గ్రామాలపై 50 మంది అబ్కారీపోలీసు కానిస్టేబుల్‌లు 19మంది అబ్కారీపోలీసు ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు స్పెషల్ ఆఫీసర్ నాయకత్వాన ఏప్రిల్ 12, 13 ల్లో దాడిచేసి వందల గ్యాలన్ల ఊటను 10 గ్యాలన్ల కాపు సారాయిని బట్టీ పరికరాలను స్వాధీనపరుచుకొని 46 గురు స్త్రీ పురుషులను అరెస్టుచేసి మధిర పట్టణానికి తీసుకొచ్చి జామీనుమీద విడుదల చేసినారు.

పోలీసు చర్య జరిగినప్పటినుండి ఎర్రుపాలెంలో అబ్కారీఅధికార్లు ఎన్నడూ దాడిచేయలేదు కాబట్టే ఆంధ్రలో ప్రొహిబిషన్ పెట్టినప్పటినుండి సంవత్సరానికి కొన్నిబట్టీలు పెరుగుతూ వచ్చినవని కాపుసారాయి బెడదను తట్టుకోజాలని గ్రామప్రజలు దాడికి పోయిన అధికార్లకు ఎన్నోవిధముల సహాయపడ్డారు.

చవుకధర దుకాణాలు:

కార్పొరేటర్ల బాధ్యతలను గూర్చి సర్క్యులర్

హైదరాబాద్, ఏప్రిల్ 17

చవుకధర దుకాణాలనిర్వహణలో కార్పొరేటర్ల బాధ్యతలను వివరించు ఒక సర్క్యులర్‌ను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జారీ చేశాడు

ఈ సర్క్యులర్ ప్రకారము ప్రతి చవుకధర దుకాణము ప్రజలసౌకర్యార్థం ఒక కంప్లెయింట్ బుక్‌ను నిర్వహించాలి. అదుకాణ ప్రాంతమునకు సంబంధించిన కార్పొరేటర్ దుకాణము నుండి ధాన్యమును క్రమముగా అమ్ముటట్లు, గుమాస్తాలు పొరపాట్లు చేయకుండా పర్యవేక్షణ చేయాలి. గుమాస్తాలు కార్పొరేటర్లతోసహకరించాలి. కాని యెట్టి పరిస్థితిలో కూడ డబ్బు గాని లేక ధాన్యం నిలువగాని కార్పొరేటర్లు స్వాధీనం చేసుకొని పని నిర్వహించుటకు వీలులేదు

సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు మొదటి అసిస్టెంట్ జడ్జికోర్టులో

ఒ. ఎస్. నెం. 149 ఆఫ్ 196)

వి. రామకృష్ణ.....వాది

వెర్సస్

వి. నారాయణ, తదితరులు.....ప్రతివాదులు

గట్టు పిరేశం (6వ ప్రతివాది)కి నోటీసు.

పైన పేర్కొనబడిన కేసులో 6వ ముద్దాయి అయిన శ్రీ గట్టు పిరేశం 28-4-1961న కోర్టుకు హాజరగుటకు నోటీసు యివ్వనైనది. పేర్కొనబడిన తేదీకి కోర్టులో హాజరుకాని యెడల కేసు ఎక్స్-పార్టీ పరిశీలించబడును.

జి. వి ఆర్. మోహన్‌రావు

వాది తరపు అడ్వొకేట్.



భారత నౌకాదళంలోని ప్రప్రథమ విమానవాహక నౌక ఐ. ఎన్. ఎస్. విక్రాంత్. మార్చి 4న దీనిని బ్రిటన్‌లో జలప్రవేశోత్సవం జరిగింది. దీని పొడవు 700అడుగులు. దీనిపై 1300మంది ఆఫీసర్లు నావికులు ప్రయాణం చేయవచ్చు.

యుగావశ్యకతను గుర్తించి వర్తించాలి

సర్వోదయ సేవకులకు శ్రీ జయప్రకాశ్ సూచన

సర్వోదయపురం, ఏప్రిల్ 17

వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 500 మందికి పైగా సర్వోదయ సేవకులు (సర్వసేవాసంఘ ప్రతినిధులు) భూదానోద్యమము అందులోని వివిధాంశాలను గురించి గ్రూపులవారీగా ఇటీవల చర్చించారు. రాత్రి జరిగిన సమావేశంలో చర్చల పర్యవసానముగా వచ్చిన అభిప్రాయాలు నివేదించబడ్డాయి. ఇందులో ముఖ్యముగా భూదానోద్యమాన్ని ఇప్పటికంటె అధిక తీవ్రతతో పునరుజ్జీవితము, పునర్జీవితము చేయాలని శాంతి సేన, సర్వోదయ పాత్రను సంఘటితము సువ్యవస్థితము చేయాలని సూచింపబడింది ఇందుకు సంబంధించిన బాధ్యతలు, సాధక బాధకాలు గుర్తుచేయబడ్డాయి.

"మంచి ఆలోచనలన్నీ, గొప్ప ఆశయమనిన్నీ కార్యక్రమ పరంపరను ప్రజాసమక్షంలో ఉంచినంత మాత్రాన అది ప్రజామోదితమై ఫలిస్తుందనిచెప్పజాలము. సమయజ్ఞులమై ప్రజాసమస్యలను కల్పించుకొని వాటిమీద పని చేసినప్పుడే సత్ఫలితము రాగలదని శ్రీ జయప్రకాశ్ సూచించారు.

"ఏనోబాజీ భూదానోద్యమము, గ్రామదానోద్యమము సర్వోదయ పాత్ర, శాంతి సేన ఇవన్నీ సమయ స్ఫూర్తినుండే బయలుదేరాయి. చాలవరకు తత్ఫలితాలను సాధించాయి. కాని ఎల్లప్పుడు ఈ కార్యక్రమాన్నే వరుసగా వల్లించడము, వీటి లిస్టును చెప్పుకొని తృప్తిపడడముజరుగరాదు కాల ప్రవాహాన్ని గమనించి నూతన కార్యకలాపాలను చేపట్టడానికి మనం సిద్ధంగా ఉండాలి. గాంధీజీ సాధించిన ప్రతి ఆందోళన కూడ శాశ్వతమైన పునాదులమీద ఆధారపడక సమయ స్ఫోరక కార్యకలాపాలేనని ఆయన సూచన చేశారు.

రాబోయే ఎన్నికలకు దేశములో వివిధపార్టీలు పెద్దఎత్తున ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. పంచవర్ష ప్రణాళిక ముసాయిదా ప్రకటించబడింది పంచాయతీ రాజ్య స్థాపనకు దేశమంతటా వాతావరణం తయారయింది. ఇలాంటిపందర్భములో వీటినిపూర్తిగా వదిలిపెట్టి మనమేమీ చేయజాలము. ఈ విషయాలన్నీ సమావిష్టం చేసుకోగలిగిన సమగ్ర ప్రణాళికే నేడు మన ఆందోళనలక్ష్యముగాఉండాలని ఆయన అన్నాడు.

స్వరాజ్యం, లభించిన తరువాత ప్రభుత్వం మనకు భిన్నమయినదని చెప్పుకోజాలము. అందులో ఏదో కొరత ఉందని త్రోసిపుచ్చజాలము కూడాను. దాన్ని పూరించడానికి ప్రయత్నించడము మన కర్తవ్యమవుతుంది. ప్రభుత్వము కూడ ప్రజాసహకారం కొరకు ఎదురుచూస్తోంది. ఈ విషయాలన్నీ యుగావసరాలుగా గుర్తించి సర్వోదయ సేవకులు నవీనమైన ఉత్సాహముతో వీటికి అనుగుణమైన కార్యక్రమము రూపొందించుకోవాలని శ్రీ జయప్రకాశ్ తన సందేశాన్ని అందజేశారు.

రవీంద్రుడు; 'పొయట్రీ' పత్రిక

షికాగో, ఏప్రిల్ 17

ఈ నెల, వచ్చే నెల అమెరికాలో దేశవ్యాప్తంగా జరుగుతున్న రవీంద్రనాథ్ టాగూర్ శత జయంతి ఉత్సవాలు తనకు గర్వకారణంగా ఉన్నదని పొయట్రీ మేగజైన్ సంపాదకుడు జాన్ ఫ్రెడరిక్ నిమ్స్ అన్నారు.

అమెరికాలో ప్రప్రథమంగా టాగూర్ రచనలను ప్రచురించిందితన పత్రికేనని ఆయన చెప్పారు.

ఈ పత్రిక 1912 అక్టోబరులో స్థాపించబడింది. ఆ సంవత్సరమే డిసెంబరులో మూడవ సంచికలోనే రవీంద్రుని గీతాంజలిలోని ఆరు పద్యాల ఆంగ్లానువాదాన్ని ప్రచురించటం జరిగింది. ఆ మరుసటేడే గీతాంజలి రచనకు రవీంద్రునికి నోబెల్ బహుమతి లభించింది.

అదే (డిసెంబరు) సంచికలో ప్రఖ్యాత అమెరికన్ కవి ఇజ్రాఫౌండ్ టాగూర్‌ని గురించి వ్రాసిన ఒక దీర్ఘ వ్యాసం ప్రచురించబడింది. ఆ వ్యాసంలో టాగూర్‌ని ఆయన రచనలను ఫౌండు శ్లాఘించారు. టాగూర్ అమెరికన్ సాహిత్య వేత్తల దృష్టిని గట్టిగా ఆకర్షించటానికి ఆ వ్యాసం దోహదం చేసింది,

పొయట్రీ మేగజైన్ తర్వాతి సంచికల్లో కూడా రవీంద్రుని 'కవిత' (1913 జూన్ సంచిక) "కథలు" (1913 డిసెంబరు సంచిక) ను "లఘు కావ్యాలు" (1916 సెప్టెంబరు సంచిక) వగైరా రచనలు ప్రచురించబడినవి.

రవీంద్రుని మరణానంతరం కూడా ఈ పత్రిక ఆయన రచనల పట్ల శ్రద్ధ చూపుతూ వచ్చింది పూర్తిగా భారతీయ రచయితల కోసమే వినియోగించిన 1959 జనవరిసంచికలో టాగూర్ రచన "ఐ విల్ వాట్ లెట్ యుగో" అనే పద్యం మొదటిపుటలో ప్రచురించబడింది.

"పాశ్చాత్య ప్రపంచం రవీంద్రుని అన్వేషించటంలో మాపత్రిక తోడ్పడగలగటం మాకు గర్వకారణంగా ఉన్నది. ఆయన రచనలను అనేకం మా పత్రికలో ప్రచురించగలిగినందుకు మా కెంతైనా సంతోషంగా ఉన్నది అయితే ఆయన కవితకు ఆంగ్లానువాదాలుఅసలు దానికి దీటుగా లేకపోవటం విచారకరం. ఆంగ్లానువాదాలలో ఒక్కొక్కప్పుడు అర్థమే చెడిపోతున్నది సరైన మాటలు పడటంలేదు. లయకూడా చెడుతున్నది

"అయితే ఆనువాదలో పాలు ఉన్నప్పటికీ రవీంద్రుని రచనలలోని ప్రాచ్య విజ్ఞానం ప్రస్ఫుటంగా కనపడుతున్నది ఇంతవరకు ఎవరూ ఇంగ్లీషులో ప్రాచ్య విజ్ఞానాన్ని ఇంత బాగా చిత్రించినవారు లేరు. ఆంగ్ల కవితలో భారతీయ వేదాంత సారాన్ని ఆయన మహోత్కృష్టంగా చిత్రీకరించినవారు" అన్నారు శ్రీ నిమ్స్ ఒక ఇంటర్వ్యూలో. నాటర్ డామ్ యూనివర్సిటీలో ఆంగ్ల భాషాచార్యులుగా పనిచేస్తున్న శ్రీ నిమ్స్, ప్రాయిట్రీ మేగజైన్ ఎడిటర్ హెన్రీ రాగో బరోపా పర్యటిస్తున్నందువల్ల ఆ పత్రికలో విజిటింగ్ ఎడిటర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్నారు.

అమియ చక్రవర్తి ఎడిటు చేసిన "ఏ టాగూర్ రీడర్" అనే సంపుటి సమీక్షను ఈ సందర్భంలో శ్రీ నిమ్స్ చూపించారు. ఈ సంపుటిని మెక్‌మిలన్ కంపెనీ న్యూయార్కులో ఏప్రిల్ 17 న విడుదల చేస్తున్నది. ప్రస్తుతం ఇండియానా యూనివర్సిటీలో పట్టభద్ర విద్యార్థి అయిన బెంగుళూరు సివాసి ఎ. కె. రామానుజం రచించిన కొన్ని పద్యాలను పొయట్రీ మేగజైన్‌లో ప్రచురించటానికి తీసుకోవటం జరిగిందని కూడా శ్రీ నిమ్స్ చెప్పారు.

రవీంద్రనాథ టాగూర్ జీవించి ఉన్నప్పుడు పొయట్రీ మేగజైన్‌కి ఆయన పంపిన వ్రాత ప్రతులను, ఈ పత్రికతో ఆయన జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను షికాగో యూనివర్సిటీ హారియట్ మన్రో మాడరన్ లైబ్రరీలో భద్రపరచారు ఈ లైబ్రరీ స్థాపకురాలు, ఈ పత్రిక తొలి సంపాదకురాలైన శ్రీమతి పేరునే ఈ లైబ్రరికి పెట్టారు.

ఆ

అద్భుత

ఆనందం

కొత్త టాయిలెట్ సబ్బు

మాయ నుంచి

వచ్చే మీగడ నురుగువల్ల

మీ చర్మానికి

పత్రమృదుత్వం పుష్పశోభ

లభిస్తాయి.



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

నగర వార్తలు

చార్మినార్ కుండల పరిశ్రమ కార్మిక సంఘం

చార్మినార్ కుండల పరిశ్రమ పనివారు ఈనెల 12 న శ్రీఎం. మల్లయ్య అధ్యక్షతన సమావేశమై తమ సంఘ నూతన కార్యవర్గానికి ఈక్రిందివారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు శ్రీరామమూర్తి నాయుడు, ఎం. మల్లయ్య, ప్రధాన నిర్వాహక కార్యదర్శులు శ్రీయుతులు ఎం. సోజీ, పి.యం. కన్నయ్యలు,ఇంకా 11మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శంకరజయంతి నికింద్రాబాదులో

నేటి కార్యక్రమం ప్రకారం ఉదయం అభిషేకము, పూజ, సహస్రనామార్చన జరిగిన తర్వాత శంకరవిజయ పురాణ శ్రవణం జరుగుతుంది. సాయంత్రము శ్రీమద్భాగవతంలో పద్యాలు, వేదములోని అపూర్వ విషయాలను గురించి ప్రసంగాలు యేర్పాటు చేయబడినవి. తర్వాత రాత్రి కథాకేసరి శ్రీముట్నూరి కుటుంబరాయ శర్మ పార్వతీ కళ్యాణం హరికథాగానం చేస్తారు రేపు, ఎల్లుండి ఉదయపు కార్యక్రమంలోనిర్వహించబడే అభిషేకం పూజ అర్చనాదులు పూర్తి అర్చనాదులు సాయంత్రం ఉపన్యాసాలు, ప్రసంగాలు పూర్తి అయిన తర్వాత "హరికథాపీయూషవర్ష" శ్రీ కూచిభొట్ల కోటేశ్వరరావు భక్త పోతన చరిత్ర హరికథా గానం చేస్తారు.

(20 వ తేదీ) ఆఖరు రోజు రాత్రి యేర్పాటుచేసిన భరతనాట్య ప్రదర్శనంలో శ్రీభాగవతుల రామకోటయ్య (కూచిపూడి భరతనాట్యాచార్యులు) శిష్యురాండ్రు చిరంజీవులు కుమారిపార్వతి,కుమారి ధర్మారాణి. కుమారి కిరణ పాల్గొంటారు ఈ సందర్భములో అభినవ గంధర్వ గౌరావధుల రామమోహన్,వాయులీనం వాయిస్తారు. మృదంగ మార్తాండ బూర్గుల రామనాథశాస్త్రి మృదంగాన్ని వాయిస్తారు.

ఈఉత్సవాలలో శ్రీకేరళ సుబ్రహ్మణ్యశాస్త్రి శంకర విజయ పురాణ శ్రవణంచేస్తున్నారు. శ్రీమల్లాదిచంద్రశేఖరశాస్త్రి, శ్రీమద్భాగవతంలో ఉపన్యాసాలు గావిస్తున్నారు. శ్రీ రేమిల్లి సూర్య ప్రకాశశాస్త్రి వేదంలోని అపూర్వ విషయాలను వివరిస్తున్నారు.

రైల్వే వారోత్సవాల పూర్తి

ఆర్. టి.సి. గ్రౌండ్స్‌లో జరిగిన విశేష కార్యక్రమంతో రైల్వే వారోత్సవాలు ఇక్కడ సమాప్తమైనవి. ఈ కార్యక్రమాన్ని దాదాపు 60మంది తిలకించారు. శివపార్వతి మరియు కథక్ నృత్యాల్లో ప్రేక్షకులను బాగా ఆకర్షించాయి.

అర్ధరాత్రి తిరుగుతున్న వారిపై పోలీసుల చర్య

సుల్తాన్‌బజార్ డివిజన్ పోలీసు అధికారులు గతవారంలో వీధుల్లో అర్ధరాత్రి తిరుగుతున్న 180 మందిని యెందుకు పడుకున్నది సంజాయిషీ చెప్పుమని అడగగా సరియైన జవాబులు చెప్పలేనందువల్ల వారందరినీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 54వ సెక్షన్ క్రింద నిర్బంధంలోకి తీసుకొన్నారు.

బజారులో అసత్యంగా ప్రవర్తించిన 90 మందిలో 70 మందిపై పోలీస్ సిబ్బంది నగర పోలీసు చట్టంక్రింద ప్రొనిక్యూషన్ కేసులు పెట్టింది చెప్పిన గడువులోపల వ్యాపారం నిలుపుదల చేయనందున 10 హోటళ్లపై కేసులు పెట్టింది 8 మంది ఆడవాళ్లమీద వ్యభిచార నిరోధ చట్టంక్రింద కేసులు పెట్టింది. ఆడపిల్లల వెంటబడ్డ యిద్దరు యువకులపై కేసులు పెట్టటం జరిగింది.

గౌలీగూడాలో 5గురు జూదరులు సట్టా వ్యాపారపు చీట్లను ఇస్తుండగా అప్జల్ గంజ్ పోలీసు సిబ్బంది వారిని నిర్బంధంలోకి తీసుకొని వారివద్దవున్న రూ. 80 బు, సట్టా చీట్లు స్వాధీనం చేసుకొన్నది. సర్కిల్ యిన్స్‌పెక్టర్ శ్రీ వెంకటరెడ్డి నాయకత్వాన చేసిన మరో దాడిలో పోలీసు ఉద్యోగులు రిస్సల్లా అబ్దుల్లా ప్రాంతంలో లైసెన్సు లేకుండా మద్యం అమ్ముతున్న 8 మందిని అరెస్టుచేశారు అక్కడవున్న 8 కల్లుకుండలను పోలీసు వశపరచుకొన్నారు ఎక్సైజ్ చట్టంక్రింద యీ 8 మందిపై కేసులు రిజిస్టరు చేయబడినవి.

మహారాష్ట్రలో వేసవా అనుబోటగల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్న చేపల పరిశ్రమ దృశ్యం.

రాష్ట్రపతిచే ఉత్తమ బహుమతి నొందిన మహోజ్వల హిందీ చిత్రము.

8000 అడుగుల పొడవుగల ఆకర్షణీయ గాథ మరియు ఇంపైన పాటలతో నిండిన ఉత్తమ చిత్రం.

"ఐ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"

37 వ వారము

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైదరాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం:

మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో నడుచుచున్నది.

(Balar) —సెమినీ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

K. A. S. ప్రొడక్షన్స్ సమర్పించు

B. V. N. ప్రొడక్షన్స్ వారి:

పాపాల భైరవుడు (తెలుగు)

తా: అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజి, నంబియార్, వీరప్ప, గోపాల్, రాజ్‌కుమారి.

ప్రకాష్ మంగళ్ హాట్. రాహత్ ముషీరాబాద్. చిత్రా సికింద్రాబాద్.

ఆటలు: 6-15 మరియు 9-30.

మరియు లక్ష్మి వరంగల్. శ్రీ వెంకటలక్ష్మి టాకీస్ ఖమ్మం.

తదుపరి మార్పు: ప్రకాశ్- నిజామాబాద్.

—పూర్ణ విడుదల.

విజయవంతమైన 5వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: మీనాకుమారి, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగా, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ హైదరాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా సికింద్రాబాద్ నేడు 2 ఆటలు: 6-15, 9-15.

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

6 వ సంయుక్త వారము

ప్రసాద్ అర్టు పిక్చర్సు

భార్యాభర్తలు

నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, రమణారెడ్డి,

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్.

నేడు 2 ఆటలు: 6-00, 9-30.

—నవయుగ.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4413

హైద్రాబాద్, ఏప్రిల్ 17

(క్వింటల్ ధరలు)

నానకరాంబు	56-00 60-00
గర్కులు	51-00 53-00
పాలకుర్కులు	56-00 58-00
24 నంబర్లు	68-00 71-00
ఒంగారుతీగెలు	67-00 71-00
గుజ్జలు	59-00 60-00
గొల్లైనియ్యం	48-00 50-00
కుసుమనియ్యం	58-00 60-00
దొడ్డనియ్యం	54-00 59-00
వెంబర్లు కొ.	68-00 71-00
పాంబర్లు	68-00 71-00
కొత్తపాంబర్లు	62-00 68-00
మాకులు	80-00 98-00
వరంగల్ పాం. పా.	75-00 75-50
బన్సి గోధుమలు	54-00 57-00
శర్బతి గోధుమలు	

సెంట్రల్ రైల్వే

నోటీసు

1961 ఏప్రిల్ నుండి జూన్ వరకు ట్రాఫిక్‌ను అదుపులోనే ఉద్దేశ్యంతో బొంబాయి విటి మరియు కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌ల మధ్య హోలిడే స్పెషల్ ట్రయిన్లు నడుపబడుతవి. ప్రజలసౌకర్యార్థమై ఏప్రిల్ 18 మంది జూన్ 1961 వరకు సికింద్రాబాద్ మండి బయలు దేరు నెం. 334 అప్ రైలుకు ప్రతి మంగళ, గురు, శనివారములు అదనముగా ఒక మూడవ తరగతి పెట్టె అమర్చబడగలదు. ఇది బొంబాయి విటికి చేరనమ్మట వాడి వద్ద హోలిడే స్పెషల్‌కు తగిలించబడగలదు. తిరుగు ప్రయాణంలో వాడికివచ్చే హోలిడే స్పెషల్‌కు ఒక మూడవ తరగతి పెట్టె అదనంగా తగిలించబడి బొంబాయి విటి నుండి ఇది ప్రతి శని, సోమ, మంగళవారాలు సికింద్రాబాద్‌కు వచ్చే నెం. 339 డౌన్ బండి అమర్చబడగలదు. ఇంకా అదనముగా వివరములు కావలసిన వారు సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

సువర్ణావకాశము

మీరు బాధపడువాతము, పడువాయువు, కంపన వ్యాధులతో బాధపడుచున్నారా?

(1) శరీరమందలి యేభాగములోనైనా తిమ్మిరియున్నా

(2) వణుకు, మానసిక దుర్బలత్వము శరీర దుర్బలత్వము, రక్తపు ఒత్తిడి మొదలగువున్నా సుప్రసిద్ధ భారతీయ వైద్యుడు, ప్రత్యేక ప్రావీణ్యత కలవాడు, సువర్ణపతకమును పొందినవాడు మాలిక్ దయారాం రయిస్‌ను సంప్రదించుటకు మరువద్దు. ఆయన యిట్టి భయంకర వ్యాధులతో బాధ పడుచున్న వేలకొలది రోగులను నయంచేశారు.

మిలాప్ న్యూఢిల్లీ ఎడిటర్ శ్రీ రణబీర్ ఇలావ్రాశారు.

"మాలిక్ సాహెబ్ నా కుటుంబములో పెక్కురకు నయంచేశారు. ఇతరవైద్యులు నయముకాదని ప్రకటించిన పెక్కురోగులను ఆయన బాగుచేశారు."

మాలిక్ సాహెబ్ ఏప్రిల్ 27 వరకు హైద్రాబాదులోనే యుంటారు. వారిపుడు ముకర్రంజాహి (హైద్రాబాద్) రోడ్డులోని మిలాప్ భవనములో బసచేశారు. ఫోన్ నెం. 4402.

ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు

సాయంత్రం 4 నుండి 8 గంటల వరకు వారితో సంప్రదింపవచ్చును.

ఢిల్లీ అడ్రస్:

మాలిక్ అయుర్వేదిక్ వైద్యశాల రిజిష్టర్

కోతి నం. 7454 రోహటక్ రోడ్డు,

న్యూఢిల్లీ ఫోన్. నం. 52221 టెలిగ్రాం: పారాలిసిస్.

లేఖావళి

లఘుపరిశ్రమలకై అభ్యర్థన

ఆర్యా!

మెదక్ జిల్లా తాలూకాలో ఉన్న ఆల్యాబాదు ప్రాంతములో రెండు మూడు మైళ్ళలో 80 గ్రామాలు ఉన్నవి అందు నివసించు ప్రజలము 75 వేలవరకు ఉన్నాము. ఈరోజులలో జీవనముగడువక 25 వేల ప్రజలు ఇతర రాష్ట్రములకు వెళ్ళి జీవించుచున్నారు. ఇక్కడ 50 వేల ప్రజలము వెనుకబడిన తరగతి వారలు, చేనేత వారలము అధిక సంఖ్యలో ఉన్నాము. ఇక్కడ ఏపరిశ్రమలేక 50 వేల ప్రజలము జీవనము గడుపుకొనటానికి చాలా ఇబ్బందులు పడుచున్నాము. కావున ఆల్యాబాదు ప్రాంతమును అభివృద్ధి ప్రదేశికలో చేర్చి చేతి పరిశ్రమల సంస్థ స్థాపించి యిక్కడి 50 వేల ప్రజలకు జీవనము కలుగజేస్తారని మేముమీతో విజ్ఞాపనము చేయుచున్నాము. దివ్య చిత్తమునకు తేగలరని మనవి.

ఇట్లు

ఆలియాబాదు ప్రజలు

కుమ్మలు	52-00 54-25
కందులు పెద్దవి	40-00 42-50
కందులు చిన్నవి	87-00 89 00
మినుములు	52-00 55-00
పెసలు	43-00 45-00
తెల్లం కొ.	25-00 95-00
పెసర్లు కొ.	53-00 56-00
శ కొన్నలు	36-00 38-50
ప కొన్నలు	92-00 95-00
మిరపకాయలు	95-00 145-00
పసుపు	88-00 94 00
ఉల్లిగడ్డ కొ.	9 0 11-50
చింతపండు కొ.	60-00 85-00
నల్ల వులువలు	84-00 85-00
తెల్లనువ్వులు	160-00 172-00
పద్దలు	40-80 40-70
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	51-00 52-00
శెనగపప్పు	51-00 53-00
పెసరపప్పు	73-00 76-00
మినుపపప్పు	71-00 72-00
అముదాలు	64-00 65-25
లంకపిండి	46-00 47-00
ఇలాతిదాన చి. 1 కి	85-00 87-00
యెర్ర నువ్వులు	180-00 184-00
యెర్ర బొబ్బర్లు	
అల్లం	55-00 63-00
యెల్లిగడ్డ	35-00 65-00
పల్కునూనె	21-25
ధనియాలు	83-00 86-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

ఒంగోలులో పన్నుల విధింపు పద్ధతులపై తీవ్ర విమర్శ

(మావిలేఖరి)

ఒంగోలు, ఏప్రిల్ 17

"ప్రతి పురపాలక సంఘములో పన్నుల విధింపు సవరణల అధికారము కలిగియున్న ప్రభుత్వ అధికారులు బాధ్యతలు వహించి యుండుటచే ఐదు సంవత్సరములకొకసారి పన్నులు సవరించు విధానము పురపాలక సంఘములలో అనవసరమై యున్నందు వలనను, ఆ విధానమును రద్దు చేయ వలసినది"గా కోరుచూ ఒంగోలు పట్టణ సంక్షేమ పన్ను చెల్లింపుదార్ల సంఘ సమావేశములో తీర్మానించ బడినది.

సంఘ అధ్యక్షుడైన యీ సమావేశమునకు స్థానిక ప్రముఖులు, సంఘ అధ్యక్షులు డాక్టర్ సి. ఎ. కె ఆచార్య అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు జి. యస్. స్వామి (అడ్వొకేటు), అదిపూడి వెంకట సుబ్బారావు (కౌన్సిలర్), గంటా సుబ్బరామయ్య, అద్దంకి వెంకట కృష్ణయ్య, కె. శ్రీమన్నారాయణ (కౌన్సిలర్) గారలు యీ నెల నుండి అమలులోనికివచ్చియున్న యీ పన్నులు సవరణ, పెంపకములను గురించి ఉపన్యసించారు.

ఈ సమావేశములో 1956 వ సంవత్సరమునాటికి ముందు విధింపబడియున్న పన్నులను వసూలుచేయుటకు పురపాలక సంఘమువారికి ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా, 1956 లోనూ ఇటీవలనూ జరుపబడియున్న పన్నుల సవరణను రద్దు చేయవలసినదిగా కోరుచూ తీర్మానించారు.

ప్రస్తుత పన్నులసవరణ, పెంపకముల దృష్ట్యా పరిస్థితులకు అనుగుణముగా ఒక తీర్మానమును తీర్మానించి ప్రభుత్వమువారికి పంపవలసినదిగాఒంగోలు పురపాలక సంఘమువారిని కోరుచూ యీసమావేశములో తీర్మానించబడియున్నది.

పన్నులసవరణలలో అర్హులకు ఇవ్వబడియున్న ఇండ్లకు ఇవ్వబడనిఇండ్లకు వ్యత్యాసములేకుండా పన్నువిధింపు దృష్ట్యా, ప్రతియొక్క పన్నులసవరణ అధికారికి యిది గమనించుమని ఉత్తర్వులు జారీచేయవలసినదిగా ప్రభుత్వం వారినిమరియొకతీర్మానములోకోరిరి.

రోడ్ల ప్రక్కనున్న శాలువలపైన పరచబడియున్న రాళ్ళకు కూడా పన్నుల విధింపు జరుగుట అక్రమణ కాని వాటి ఆక్రమణలుగా పరిగణించి పన్ను విధించుట జరిగియున్నదని అది రద్దుచేయవలసినదిగా కోరుచూ తీర్మానించారు.

పన్ను చెల్లింపు దారులు తగ్గింపు కొరకు పంపుచున్న అపీళ్ళను పన్ను చెల్లించక పూర్వమే అంగీకరించి తగు అవసరమైన చర్యలు గైకొనవలసినదిగా పురపాలక సంఘమువారిని కోరుచూ పన్నుచెల్లింపుదార్లసమావేశములో తీర్మానించబడినది.

ఒంగోలు 21 మంది జూదరుల అరెస్టు

శ్రీ కె. యస్. శ్రీనివాసన్ అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు, శ్రీ కె. సుబ్బారావు (పోలీసు ఇన్స్పెక్టరు) శ్రీ జి. భాస్కర్ (సబ్ ఇన్స్పెక్టరు), ఒంగోలులోని జూదగృహములపై దాడిజరిపి 21 మందినిఅరెస్టు గావించారు. 200 రూపాయలు ఇతర జూదమునకు సంబంధించిన వస్తువులు దొరికినట్లు వార్త.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం.4890.	
హైద్రాబాద్ ఏప్రిల్ 15	
బంగారం	142 00
ఆశోక్ టీన్‌పులు	142-25
నవర	95-00
వెండి 100 తు.	24.200
చిల్లర	2-44

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 17	
ప్రారంభం	32-78
ముగింపు	32-78

(1 పేజీ తరువాయి)

మున్సిపల్ వైస్ చైర్మన్ అందచేసిన మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన నివేదికలో యీ పథకం 1910 లో రూపొందించ డిందని దీనికి 1951లో ప్రభుత్వ అనుమతి లభించి 1952లో యిది అమలులోకి తేవడం ప్రారంభమైనదని 1961 లో పూర్తి అయిందని దీని అమలుకు రూ. 24.33 లక్షలుఖర్చుఅయిందన్నారు. మున్సిపాలిటీదిపకైభరించవలసిన వాటారూ.8 లక్షలు అప్పు చేసిందని మిగిలిన రూ. 14 33 లక్షలు ప్రభుత్వము గ్రాంట్ల రూపములో యిచ్చి సాయపడిందని ఈపథకమువల్ల లభించే నీరు 52 జనాభాకు సరిపోతుందని 1981 నాటికి మనిషికి 15 గ్యాలనుల నీరు లభిస్తుందని అది 25గ్యాలన్లవరకు పెరిగేవీలున్నదని రిజర్వాయర్‌లో 90 మిలియనుల గ్యాలన్ల నీరు నిల్వచేయడానికి అవకాశమున్నదని యిది 4 మాసాలకు సరిపోతుందని నివేదికలో తెలియచేయబడింది.

మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి చేసిన ప్రసంగములో నంద్యాలలో ప్రత్తి వేరుశనగ పండించే శ్రీమంతులైన ఉత్పత్తిదార్లు పైవేటు రంగములో కాగితాలు, నూలు ఉత్పత్తి చేయు పరిశ్రమలులాంటివి నెలకొల్పడానికి ముందుకు రావాలని సలహా ఇస్తూ పరిశ్రమలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వము ఆశిస్తున్నదని ముందుతరాల వారికి ఉపాధికి యిదిమంచి దోహదకారిగా రూపొందకలదన్నారు.

ముఖ్య మంత్రి చేసిన ఉపన్యాసములో త్రాగటానికి నీటికై నంద్యాల పౌరులు గడచిన 50 యేండ్లుగా కంటున్న కలలు నేటికి ఫలించాయన్నారు నంద్యాలలో వ్యవసాయ కళాశాల నేర్పాటుచేసే విషయాన్ని ప్రస్తావించి రాయలసీమలో యీ సంస్థను నెలకొల్పుటకు స్థల నిర్ణయం చేయడానికై ఒక పరిశీలక సంఘాన్ని నియమించటం జరిగిందని ఆ సంఘ సభ్యులు యీ సందర్భంలో యీ ప్రాంత జిల్లాలలో పర్యటించటం పూర్తి అయిందని ప్రభుత్వం వారివద్దనుంచి వచ్చే నివేదిక కొరకు యెదురు చూస్తున్నదని యీ విద్యాసంస్థకు స్థలనిర్ణయంచేసే సమయంలో నంద్యాల విషయం ప్రభుత్వం గుర్తులో పెట్టుకొని దానికి విలువయిచ్చి పరిశీలిస్తుందన్నారు.

ఈ సందర్భంలో శ్రీమతి కడప రామసుబ్బమ్మ ఎం. ఎల్. సి. కడప, నంద్యాలలను గురించి తెలిపిన అభిప్రాయాన్ని పేర్కొంటూ మిగతా శాసన సభ్యులు యీ ప్రాంతంలో నెలకొల్పే వ్యవసాయ కళాశాల విషయంలో వెల్లడించిన భావాలను కూడ యీ సంస్థకు స్థల నిర్ణయం చేసే సమయంలో దృష్టిలోకి తీసుకోవటం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. రాయలసీమలో తరచూ తలెత్తే క్షామాన్ని శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రధాని శ్రీ నెహ్రూకూడ దీనిని స్వయంగా గమనించారని రాయలసీమలో వచ్చిన కరువు రోజులో శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య చేసిన కృషిని ప్రధానిశ్లాఘించారని ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈ ప్రాంతాల విషయంలో తగినంత శ్రద్ధ తీసుకొని తమ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరములో ఒకకోటి యాభైలక్షలు రూపాయలు యీ జిల్లాలో బావులు పూడికలు తీయడానికి యి మంజూరుచేసింది. ఈ ప్రాంతపు ప్రతిజిల్లాలో ఆ మొత్తము ద్వారా 2 వందలు నూతులు పూడికతీయడానికి వీలేర్పడింది. భూములు సర్వేడి పథకంక్రింద ఇక్కడ ప్రతిజిల్లాలో వెయ్యిబావులు పూడికతీయుటకు సొమ్ము మంజూరుచేసేవిషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలించవచ్చు. ఇలాగే మిగతావికూడ ఆలోచించబడతాయి. 50 ఏండ్లు కృషితో యీ వూరిలో మంచినీటి సరఫరా పథకం ఫలించింది. దీనికయి కృషి చేసిన మాజీ చైర్మెన్, పురప్రముఖులు అభినందనీయులని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య ఎం ఎల్. సి. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ డి. కుప్పరావు, శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు ప్రణాళిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. బి. శెట్టి నంద్యాల నీటి పథకం విషయంలో చూపిన శ్రద్ధా సక్తులు గమనార్హములని చెప్పి మొదటి నల్లాను (కొళాయిని) ఆవిష్కరించారు పైర్మెన్ వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

గిద్దలూరులో మంత్రుల కార్యక్రమం

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య యీనెల 12న కర్నూలుజిల్లా గిద్దలూరులోని పివేకానంద జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూలు వార్షికోత్సవసభలో చేసిన ప్రసంగంలో స్థానిక ప్రజలనుంచి విశాలాంధ్ర రూపములో కాలసినంత సొమ్ము లభించిన పక్షంలో ఒక కళాశాల నెలకొల్పేవిషయాన్ని పరిశీలిస్తుందన్నారు. తలపెట్టిన కార్యక్రమం నిర్వహించడములో యేకమనస్సుతో నిజాయితీగా కృషిచేయటానికి అందరూ ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజల అవసరాలనుతీర్చడానికి పాటుపడవలసిందనిసలహా యిచ్చారాయన. సభకు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పి డబ్ల్యు డి మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, పెండెకంటి వెంకట సుబ్బయ్య ఎం.పి. డి. పాండురంగారెడ్డి ఎం. ఎల్. సి, శ్రీ జె. రామిరెడ్డి ఎం. ఎల్. ఎ మద్దూరుసుబ్బారెడ్డి ఎం ఎల్. సి, శ్రీ డి. సుబ్బారాశాస్త్రి ఎం.ఎల్.సి, జిల్లా కలెక్టర్ శ్రీ జి. నారాయణచెట్టి తదితర అధికారులుఅనధికారులు సభకువచ్చిన ప్రముఖులలో కలరు.

సభకు ముందు పాఠశాల ఆవరణలో ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించి, విద్యార్థుల వందన స్వీకారముచేసి లక్షాన్నలభయి వేల రూపాయల ఖర్చుతో నిర్మించబడ్డ పాఠశాల నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. పబ్లిక్ వర్క్సు మంత్రి ఉత్సవసందర్భంలో జరిగిన ఆర్చ్సు సైన్సు ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. సంస్థ ఆవరణలో నిర్మించబోవు ఆడిటోరియంకు ఆయన శంకుస్థాపనచేశారు.

సభలో శ్రీ పిడతల రంగారెడ్డి సేవానిరతిని పేర్కొంటూ శ్రీ లక్ష్మీపతి శాస్త్రి తాము రచించిన పద్యరత్నాలను చదివారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ మల్లికార్జునశాస్త్రి సంస్థనివేదిక నందచేశారు

నివేదికలో యీ విద్యాసంస్థపట్ల మంత్రి శ్రీపిడతలరంగారెడ్డి చూపిన శ్రద్ధాసక్తులను చేసినకృషిని ప్రధానోపాధ్యాయుడు శ్రీ మల్లికార్జునశాస్త్రి వర్ణించారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సభాఅధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య చేసిన ప్రసంగాలలో శ్రీ పిడతల రంగారెడ్డి వివిధరంగాలలో చేసినకృషిని పేర్కొన్నారు.

తర్వాత ప్రణాళికలమంత్రి శ్రీ రంగారెడ్డి ఉపన్యసించారు. జనగణమనతో సభముగిసింది.

కొత్తరకం టెలిఫోను పరికరాల తయారీ

బెంగుళూరు సంస్థ కృషి

బెంగుళూరు, ఏప్రిల్ 17

తృతీయ ప్రణాళికాకాలం ఆఖరయ్యేలోగా, బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ సంస్థ ఒక కొత్తరకం టెలిఫోనుపరికరాలనుఉత్పత్తి చేస్తుంది. ఈ పరికరం నమూనాను పూర్తిగా ఫ్యాక్టరీలో పనిచేసే భారతీయ ఇంజనీర్లే రూపొందించారు. ఈ రిసీవరు తాలూకు విడిభాగాలన్నీ స్వదేశంలోనే ఉత్పత్తి అవుతాయి. కొన్నిరకాల ముడిపదార్థాలుమాత్రం అతి స్వల్పంగా విదేశాల నుంచి దిగుమతి చేసుకోబడతాయి. కొద్ది కాలానంతరం, వీటిని కూడా స్వదేశంలోనే ఉత్పత్తి చేయనున్నారు. ఈసంస్థ మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ ఎస్.కె. కండేలాల్ యీ ఉదయం పత్రికా విలేఖరుల సమావేశంలో యీ విషయం తెలియ జేశారు. ఇందువల్ల విదేశ మారకద్రవ్యం కూడా చాలా ఆదా అవుతుందని కూడా ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలములో ఫ్యాక్టరీలోఉత్పత్తిలక్ష్యాన్ని ఎంతో అధిగమించిందని శ్రీ కండేలాల్ చెప్పారు

టెలిఫోను ఇండస్ట్రీస్ వారు పెద్దఎత్తున ట్రాన్సిటరు పరికరాలఉత్పత్తికి పూనుకున్నారనీ ఈ పరికరాల డిజైనులు పూర్తిగా ఇక్కడ ఫ్యాక్టరీలోనే తయారైనాయని ట్రంకు సర్వీసులో జాప్యం తగ్గించడానికి యీ సామగ్రి తోడ్పడగలదనీ అన్నారు. ఈసామగ్రి ఉత్పత్తి నిరుడుప్రారంభం అయిందనీ, నిరుడు 60 ఛానెలుకు సామగ్రి సరఫరా చేయబడిందనీ చెప్పారు. ఈ ఏడు 480 ఛానెలుకు సామగ్రి తయారు అవుతుంది. ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ వారు తొలి పర్యాయంగా టెలెక్స్ పరికరాల ఉత్పత్తిని కూడా ప్రారంభించారనీ యీఏడు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులకు రెండేసి వందల లైన్లతో 4 ఎక్స్ఛేంజీలను సరఫరా చేయడం జరుగుతుందనీ, శ్రీ కండేలాల్ చెప్పడించారు. ఇందుకు తోడు ఫ్యాక్టరీలలో సున్నితమైన పరికరాల ఉత్పత్తిని కూడా ప్రారంభించినట్లు చెప్పారు.

చేనేత పరిశ్రమకువాడే సన్నరకం నూలు

ఎక్సైజు పన్ను వేయవద్దని ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

చేనేతపరిశ్రమలో వాడబడే సన్నరకం నూలుపై వేయదలచే ఎక్సైజు పన్నును ఉపసంహరించవలసినదిగా అఖిలభారత చేనేతసంఘం మరియు ఇతర చేనేత సహకారసంఘాల ప్రతినిధివర్గంఒకటి నేడుప్రధానినెహ్రూను కలసి కోరినది. ఈప్రతినిధివర్గానికి ఎమ్.ఎస్. సోమప్ప నాయకత్వం వహించాడు.

ఇండియా-అమెరికా సంబంధాలు

ఉభయ తారకమైనవని

మైసూరుమహారాజాఅభిభాషణ

క్లీవ్‌లెండ్, ఏప్రిల్ 17

ఇండియా-అమెరికా దేశాలమధ్య ఇప్పుడున్న సన్నిహిత సాంస్కృతిక సంబంధాలు గతంలో ప్రాక్పశ్చిమ సంబంధాల వలెనే ఈరెండు దేశాలకు లాభదాయకమైనవని మైసూరు మహారాజా జోస్యము చెబుతున్నారు.

గురువారమునాడు స్థానిక ప్రపంచ వ్యవహారాల సంఘ సమావేశములో ఉపన్యసిస్తూ, ఆయన పై విధముగా అన్నారు. ఆయనప్రస్తుతము ఉపన్యాసాలిస్తూ అమెరికా ఈకోస్తానుంచి ఆకోస్తావరకు పర్యటిస్తున్నారు. ఆయన అమెరికాలో పర్యటించటము ఇది మూడవసారి.

ఈ రెండు ప్రజాస్వామిక దేశాల మధ్యగల సన్నిహిత సంబంధాలను నొక్కి చెబుతూ ఇండియా-అమెరికా సాంస్కృతిక సంబంధాలు అనేక చారిత్రక సంఘటనలతోకూడి ఉన్నాయన్నారు.

ప్రస్తుతం ఇండియాను ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చెబుతూ మైసూరు మహారాజా ఇట్లాఅన్నారు; "మా ఆధారాలతోనే మా దేశాన్ని పారిశ్రామికం చేసుకోవాలని చూస్తున్నాము. అట్లానే మా సమస్యలన్నిటికీ దేశములోనే పరిష్కార మార్గాలనుచూచుకోవాలనుకొంటున్నాము.

విద్యార్థుల వినిమయ కార్యక్రమాన్ని శ్రీ మహారాజా మెచ్చుకొన్నారు. అందువల్ల అనేకమంది భారతీయ విద్యార్థులు అమెరికాలో ఉన్నత సాంకేతిక శిక్షణ పొందే అవకాశం లభించిందన్నారాయన.

ఈనాడు 40,000కు పైగా భారత విద్యార్థులు అమెరికాలో చదువుకొంటున్నారని చాలమంది అమెరికన్లకి తెలుసునుగాని ఇండియాలో అమెరికా ప్రభుత్వ సహాయముతోవచ్చి చదువుకొంటున్న అమెరికన్ విద్యార్థుల సంఖ్య చాల పెరుగుతున్నదని చాలమందికి తెలియదు అన్నారు. ఫుల్ బ్రయిట్ స్కాలర్‌షిప్పులు ఇందుకు ఉపయోగపడుతున్నవి. ఇంకా ఫోర్డు ఫౌండేషన్ సహాయముతోకూడా చాల మంది అమెరికన్ విద్యార్థులు ఇండియాలో చదువుతున్నారనికూడా ఆయన జ్ఞాపకము చేశారు.

ఇండియా, అమెరికా దేశాల ప్రజలు జీవిత పరమార్థాన్ని తెలుసుకొనటానికి అన్వేషణ జరుపుతున్నారన్నారు.

మీకు ఒక జాతిగా జీవితసారాన్ని గురించిన చింతన శక్తి ఉన్నది. అమెరికన్లు చాల శాత్త్వికులు. మీరు చేస్తున్నది తప్పో ఒప్పో తెలుసుకోవాలన్న చింతన మీలో నిరంతరము కనపడుతుంటుంది.

"ఇది నిజముగా అమూల్యమైన సంపద అని నా భావము. ఈ అంశం మన ఉభయ దేశాలమధ్య ఏకీభావముగా మరింత బలపడగలదని ఆశిస్తున్నాను" అన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ శాసనం వ్యవహారాలు

హైదరాబాదు, ఏప్రిల్ 17

1961 మార్చినెలలో రు 25 లక్షలు అనుమతించబడిన మూలధనంతో సహకార పైనాన్సుఅండ్ ఇన్ వెస్టుమెంట్ కార్పొరేషను లిమిటెడ్ అనే పబ్లిక్ కంపెనీ, రు.50లక్షల అనుమతించబడిన మూలధనంతో ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్ (ప్రైవేట్ కంపెనీ) అనే భారీ ప్రభుత్వ కంపెనీ రు. 4 లక్షల అనుమతించబడిన మూలధనముతో మరో ప్రైవేట్ కంపెనీ రిజిస్టరు చేయబడ్డాయి. ది ఆంధ్ర రబ్బర్ వర్క్సు లిమిటెడ్, ది గోపాల్ గ్లాస్ వర్క్సు లిమిటెడ్, ది దక్కన్ ఎస్టేట్ లిమిటెడ్, ది పిట్టీ లిమిటెడ్, ది హైదరాబాదు సినీ డిస్ట్రిబ్యూటర్స్ ఎక్స్‌హిబిషన్ అనే ఐదు పబ్లిక్ కంపెనీలూ, రెండు ప్రైవేటు కంపెనీలూ సమీక్షా కాలములో రద్దు చేయబడ్డాయి. కంపెనీల (సవరణ) చట్టము (1930) లో 43 (ఎ) సెక్షను నిబంధనలదృష్ట్యా రెండు ప్రైవేటు కంపెనీలు పబ్లిక్ కంపెనీలయ్యాయి.

రిజిస్ట్రారుకు ఆస్థి అప్పుల పట్టికలు ప్రతులను దాఖలు పరచనందుకు ఈ నెలలో ఒక పబ్లిక్ కంపెనీపైనా, చాలా డైరెక్టరులపైనా న్యాయస్థానములో నాలుగు ఫిర్యాదులు నమోదు చేయబడ్డాయి. ఆస్థి అప్పుల పట్టికను వార్షిక సర్వసభ్య సమావేశములో ప్రవేశపెట్టనందుకూ, వాటి ప్రతులను రిజిస్ట్రారుకు దఖలు పరచనందుకూ కంపెనీలపై పెట్టిన రెండు ఫిర్యాదులపైనా సమీక్షా కాలములో న్యాయస్థానము తీర్పు యిచ్చింది ఈ కేసులలో విధించిన మొత్తము జరిమానా 575 రూపాయలు.

రాకపోకలు

రాష్ట్ర ఆరోగ్య, వైద్యశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు విశాఖపట్నం, సింహాచలం, అనకాపల్లి, తుమ్మపలలలో పర్యటించి యీనెల 21వ తేదీ సాయంత్రం 4-10 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

ఆహార, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఏప్రిల్ 19వతేదీ మధ్యాహ్నం 1-30 గంటలకు రైలు దేరి ఏలూరువెళుతారు. తర్వాత చేబ్రోలు, తణుకు, పిఠాపురం, విజయవాడలలో పర్యటించి 22వ తేదీ ఉదయము 10 గంటలకు నగరానికిచేరుకుంటారు.

84 కొత్త కేసుల విచారణ ప్రారంభం

ప్రత్యేకపోలీసు సంస్థ ఫిబ్రవరి మాసపు నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

1961 ఫిబ్రవరిలో ప్రత్యేక పోలీస్ సంస్థ విచారణ ప్రారంభించిన 84 కొత్త కేసులలో, 15 మంది గెజిటెడ్ ఆఫీసర్లతోసహా నూరుమందికిపైగా ప్రభుత్వోద్యోగులు ఇరుక్కున్నారు.

అట్టి గెజెటెడ్ అధికారులలో వర్కుస్, గృహనిర్మాణ, సరఫరా-రైల్వేలు- ఉక్కు, గనులు, ఇంధనం-వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖలలో ఒక్కొక్కశాఖకు ఇద్దరుచొప్పున పునరావాస,- ఆర్థిక- ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖలలో ఒక్కొక్కశాఖకు ఒకరుచొప్పున కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవారు ఒకరు ఉన్నారు.

రైల్వేలకు చెందిన 6 గురు, పునరావాసశాఖకు చెందిన వారొకరు, హిందూస్థాన్ విమాన సంస్థకు చెందిన మరొకరు మొత్తము ఎనమిది మంది ప్రభుత్వోద్యోగులు సరిగ్గా లంచం పుచ్చుకొంటుండగా పట్టుబడ్డారు.

శిక్షలు

ఒక గెజెటెడ్ అధికారితో కలుపుకొని మొత్తము 15 మంది ప్రభుత్వోద్యోగులకు ఒక ప్రైవేటు వ్యక్తికి గరిష్ఠం జైలు శిక్షలు, మొత్తం రూ. 1,565 జరిమానాలు విధించారు.

ఒక కేసులో ఈశాన్య రైల్వేకు చెందిన డివిజనల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు కార్యాలయంలో ఎస్. ఎమ్. హెచ్. రిజ్వి అనే ఒక సీనియర్ గుమాస్తాకు లంచం పుచ్చుకున్నందుకుగాను రెండు సంవత్సరాల కఠినశిక్ష, రూ. 150 జరిమానా విధించారు. స్త్రీల శిక్షణ, ఉత్పత్తి కేంద్రానికి చెందిన రొక్కం, సరుకుల విషయములో నమ్మకద్రోహం చేసినందుకు, కార్యాలయ రికార్డులలో తప్పుడు లెక్కలు వ్రాసినందుకు ఆరుఛార్జీలపై వివిధ కాల పరిమితుల రైలు శిక్ష విధించారు.

ప్రాసిక్యూషను

లంచం పుచ్చుకోవడం, అక్రమ ప్రవర్తన, మోసగించడం, నమ్మకద్రోహం చేయడంవంటి నేరాలుచేసిన 14 గురు ప్రభుత్వోద్యోగులపై విచారణ పూర్తిచేసి కేసులుపెట్టారు.

కస్టమ్సుహౌసుకుచెందిన ఒక నివారణాధికారి, మరో 18 మంది ప్రయివేటు వ్యక్తులపై వాడకం సరుకులను వేసే ఇతరసరుకులు చేర్చి, అవసరమైన సుంకం కట్టకుండానే సరుకును లోపలికి దాటించే, క్రమంగా వాటిని దిగుమతిచేసినందుకు, కేసుపెట్టారు, దక్షిణ రైల్వేకు చెందిన ఒకమాజీ